AL - HiLaL

నెలవంక

మాస పత్రిక

జులీహజ్జా హిజ్రి శకం 1433

Vol 9, Issue: 73 November - 2012 nelavankaonline.com

مجلة الهلال (باللغة التلغوية) - ملحق مجلة البشرى



ముస్లిమేతరుల హక్కులు మరియు ఇస్లాం

IPC
لجنة التعريف بالإسلام
ISLAM PRESENTATION COMMITTEE

جمعية النجاة الخيرية

2012.indd 1 11/5/12 5:03 PM

పరస్పర సలహా సంప్రతింపులు

(భాగ్యవంతులయిన విశ్వాసుల గుణగణాలు ఎటువంటివంటే) వారు పెద్ద పెద్ద పాపాలకు, నీతిమాలిన చేష్టలకు దూరంగా ఉంటారు. క్రోధావేశానికి లోనయినప్పుడు సయితం క్షమిస్తారు. ఇంకా వారు తమ ప్రభువు ఆజ్ఞను శిరసా వహిస్తారు. నమాజు ను నెలకొల్పుతారు. వారి (ప్రతి) పని పరస్పర సలహా సంప్ర తింపుల ద్వారా జరుగుతుంది. మేము వారికి ప్రసాదించిన దానిలో నుంచి వారు (మంచి కోసం) ఖర్చు చేస్తారు".

(దివ్యఖుర్‌ఆన్- 42: 37,38)



సామాజిక, సాంస్కృతిక, సందేశాత్మక మాస పత్రిక

AL-HiLaL
నెలవంక
మాస పత్రిక

(AL-HILAL MONTHLY)

Vol 9, ISSUE: 73
November - 2012

CHIEF PATRON
Muhammad Ismail Ansari

GENERAL SUPERVISION
Khalid Al-Sab'a

EDITOR
Syed Abdus Salam Omeri

ASSOCIATE EDITOR
Sk. Habeebur Rahman Jamaee

EDITORIAL BOARD
Sk. Abdus Salam Omeri
Sk. MOHAMMED SALEEM JAMAEE
Sk. Muhammad Bilal

HOT LINE
97266676

FAX
22400057

P.O.BOX: 1613
SAFAT-13017, KUWAIT

PUBLISHED BY

IPC
لجنة التعريف بالإسلام
ISLAM PRESENTATION COMMITTEE
جمعية النجاة الخيرية

Islam Presentation Committee
Kuwait
www.ipc.org.kw

مؤسسة زخرف للدعاية والإعلان
Zukhruf Advertising Agency

www.zukhruf.net


ఈ సంచికలో....



కారుణ్య హత్య




ధర్మోపదేశం



ముగ్గురు అనకండి. ఆగిపోండి!

జాతికి ఆరోగ్యం దేశానికి సౌభాగ్యం

దేశ వ్యాప్తంగా 68% శాతం పాలు కల్తీవేనని ఈ మధ్య సమర్పించబడిన ప్రమాణ పత్రంలో పేర్కొనడం జరిగింది. క్షీరోత్పత్తి కోసం వాడుతున్న సూది మందులు మూగ జీవాలతోపాటు అమాయక వినియోగదారుల్ని బలిగొంటున్నాయి. చిన్న పిల్లల్లో కంటి చూర్పు, వినికిడి లోపాలు, జీర్ణాశయ వ్రణాలు, క్యాన్సర్ వంటి వ్యాధుల బారిన పడే ముప్పు పొంచి ఉందని నిపుణులు వెల్లడించుచున్నారు. ఈ సంవత్సరం 12.90 కోట్ల టన్నుల స్థాయికి చేరనందంటున్న క్షీరోత్పత్తిని మరింత పెంపొందించి, పాల సేకరణ పంపిణీల్లో అంతర్జాతీయ నాణ్యతా ప్రమాణాలు నెలకొల్పే దీర్ఘకాలిక ప్రణాళిక తక్షణావసరం. అందుకు దీటైన పకడ్బందీ నిఘా, నియంత్రణ వ్యవస్థలు పట్టాలకు ఎక్కినప్పుడే ఇటు జాతికి ఆరోగ్యం అటు దేశానికి సౌభాగ్యం ప్రాప్తిస్తుంది. (ఈనాడు వార్త పత్రిక)



ముస్లిమేతరుల హక్కులు...	2	ప్రముఖ హదీసువేత్తలు - 2	12
ధర్మోపదేశం	4	జర జాగ్రత్త	14
మనిషి బహిరంగ శత్రువు షైతాన్	6	ప్రథమ ఖలీఫా అబూ బకర్ - 3	15
మర్యం (అ)...	7	కారుణ్య హత్య	16
నిస్సందేహంగా నేను అల్లాహ్ దాసుడను	8	ముగ్గురు అనకండి. ఆగిపోండి!	17
ఇస్లాం, ముస్లిం గురించి అవగాహన	10	ఐపిసి వార్తలు	18
			20

حقوق غير المسلمين في الإسلام - الدين النصيحة - الشيطان عدو للإنسان - مريم عليها السلام - اني عبد الله - معنى الإسلام والمسلم - أئمة الحديث - انتبه - ابو بكر الصديق رضي الله عنه - الانتحار - لاتقولوا ثلاثة انتهوا - اخبار اللجنة

ముస్లిమేతరుల హక్కులు మరియు ఇస్లాం




మనం సమాజంలోనే నివసిస్తున్నాము. మన జీవితాలు మన ప్రమేయం లేకూండా అనేక మంది జీవితాలతో ముడిపడి ఉన్నాయి. అది మనకు ఇష్టమయినా, కష్టమయినా, ప్రత్యక్షంగానయినా, పరోక్షంగానయినా మనమందరం ఒకే నేలన పండిన ఆహారాన్ని భుజిస్తాము. ఒకే సెలయేటి నీటిని త్రాగుతాము. ఒకే వాతావరణంలో గాలిని పీల్చుకుంటాము. అంటే మనిషి సంఘజీవి అన్న మాట. మనిషి సంఘజీవి అన్న మాట ఎంత నిజమో **'మనిషి తనకు తెలియనిదానికి శత్రువు'** అన్న మాట కూడా అంతే నిజం. మనమందరం మన సొంత అభిప్రాయాలు కలిగి ఉన్నప్పటికీ మన ఇరుగుపొరుగువారి ఆలోచనలు ఎలా సాగుతున్నాయో, వారి ఆచరణలకు ముఖ్యమయిన మూలాధారాలేవో కొంత వరకయినా తెలుసుకోవడం ఎంతయినా అవసరం. దాని వల్ల మరేమీ కాకపోయినా మన చుట్టుప్రక్కల వాతావరణంలో సానుకూలతను, సహిష్ణుతను, సుహృద్భావాన్ని, సామరస్యాన్ని పెంపొందించేందుకు దోహదపడుతుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ కోణంలో చూస్తే **'ఇతరుల మతం గురించి ఎంత తక్కువగా మాట్లాడితే అంతే మంచిదేమో'** అనుకునే మనలోని ప్రతి వ్యక్తి ప్రపంచంలోని అన్ని మతాలను వాటి సరయిన రూపంలో తెలుసుకోవడానికి ప్రయత్నించడం విశ్వ శాంతి కోసం మార్గం సుగమం చేసుకోవడమే అవుతుంది. తద్వార పరస్పర అవగాహనకు, మనకు దగ్గరగా, దూరంగా ఉన్న పరిసరాలను ఉత్తమ రీతిలో తెలుసుకోవడానికి, పరస్పరం ఒండొకరిని అర్థం చేసుకొని మసలుకొనే మార్గమేర్పడుతుంది. అప్పుడు అస్పష్టత స్థానంలో, స్పష్టత, అపార్థం స్థానంలో అర్థం చేసుకునే తత్వం అలవడి, వారిధులపై వారధులు వెలిసి, అపోహల పొరలు తొలగి, గోడలకి బదులు ఒండొకరి మనసును చేరుకునే వంతెనలు నిర్మితమవుతాయి. అదే మన పుట్టుక పరమార్థం కూడాను. **"మరి మీ (పరస్పర) పరిచయం కోసం మిమ్మల్ని వివిధ వర్గాలుగా, తెగలుగా చేశాము"** అని అంటోంది ఖుర్ఆన్. (49:13)

ఇస్లాం రూపంలో ఏ కారుణ్య మేఘాలను అల్లాహ్ మానవాళికి అందించాడో అది – ముస్లిములనీ, మస్లిమేతరులనీ, ఆస్తికులనీ, నాస్తికులనీ, అస్పృశ్యులనీ, అత్యున్నతులనీ తేడా చూపక అందరికి తన కారుణ్య ఒడిలో సేద తీరే అవకాశం ఇస్తుంది. సామాజిక, రాజకీయ, గృహ హింసని, దౌర్జన్యాన్ని రూపుమాపి అహింసను, ప్రశాంతతను, న్యాయాన్ని సమపాళ్ళలో అటు స్త్రీలకు ఇటు పురుషులకు అందిస్తుంది. మానవులందరూ ఒకే దేవుని దాసులు, ఒకే మానవ జంట నుండి ఉనికిలోకి వచ్చినవారుగా పరస్పరం సోదరులని, వారు ఒండొకరి పట్ల ప్రేమ భావం, త్యాగ భావం కలిగి ఉండాలని బోధిస్తుంది. **'ఎవరు కరుణించరో వారు కరుణించబడరు'**ని నొక్కి వక్కాణిస్తుంది. ఆ కరుణను మానవుల వరకే పరిమితం చేయక సృష్టిలో ప్రతి ప్రాణి పట్ల సాత్విక ప్రేమ కలిగి ఉండాలని మరీ మరీ ఉద్ఘాటిస్తుంది. **'తన కోసం దేన్నయితే ఇష్టపడతామో దాన్నే తన తోటి సోదరుని కోసం సయితం ఇష్టపడనంత వరకు దైవ ప్రేమకు పాత్రులం కాలేమ'**ని హితవు పలుకుతుంది. ఇరుగుననున్న వారు – వీరా, వారా అన్న తేడా లేకుండా **'పొరుగుననున్న వారు పస్తులుండగా తాను మాత్రం కడుపార భోంజేసినవాడు విశ్వాసి కాజాలడ'**ని హెచ్చరిస్తుంది. **'ఎవరి హింస నుండి పొరుగువారు సురక్షితంగా ఉండరో అతను మోమిన్ కాద'**ని తీర్మానిస్తుంది. అది చెప్పిన ప్రతిదాన్నీ నూటికి నూరుపాళ్లు మహా ప్రవక్త ముహమ్మద్ (స) వారు బ్రతికుండగానే పాటించి చూపడమే కాక, అటువంటి ఓ సువ్యవస్థను, సత్సమాజాన్ని స్థాపించి మరీ వెళ్ళారు. ఇక ఇస్లాంలో ముస్లిమేతరుల హక్కుల గురించి ప్రస్తావిమచుకున్నట్లయితే –

ఒక వేళ మనకు ముస్లిమేతర బంధువులుండి వారితో మనం ఎలా వ్యవహరించాలన్న సందేహం కలిగితే **"నాకు కృతజ్ఞుడవై ఉండు. నీ తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలుపు...ఒకవేళ నీవు ఎరుగని వారి నెవరినయినా నాకు భాగ్యస్వామిగా చేర్చు అని వారు నిన్ను ఒత్తిడి చేస్తే మాత్రం వారి మాట వినకు. వారితో ప్రపంచంలో ఉన్నంత వరకు ఉత్తమ రీతీలో వ్యవహరించు".** (దివ్యఖుర్ఆన్- 31: 15) అంటూ ఆ సంశయాన్ని దూరం చేస్తుంది. ఈ ఒక్క విషయంలోనే కాదు జీవితపు అన్ని రంగాల్లోనూ ఆది మార్గదర్శకత్వం వహిస్తుంది.

స్వయంగా అంతిమ దైవప్రవక్త ముహమ్మద్ (స) రోగగ్రస్థుడయిన యూద బాలుడ్ని పరామర్శించడానికి వెళ్ళారు. పరమ కపటి అయిన అబ్దుల్లాహ్ బిన్ ఉబై అంత్యక్రియల్లో పాల్గొన్నారు. అతని కుమారుడు తన నాన్నపై కప్పడానికి ప్రవక్త (స) వారి కంబలి అడిగితే ఇచ్చారు. మనిషి మనిషిగా చూడాలన్న విషయాన్ననుసరించి ఒక యూదుని శవం పోతుండగా లేచి నిలబడ్డారు. కొందరు సందేహం వెలిబుచ్చగా **'తనూ మనిషే కదా'** అని వారి నోళ్లు మూయించారు. యూదులు –**'అస్సలాము అలైకుమ్'**–మీపై శాంతి కురియుగాక! అనడానికి బదులు **'అస్సాము అలైకుమ్'**–మీకు చావు మూడుగాక! అని శపించినా ప్రవక్త (స) వారి మన్నించారు. విషం పెట్టి చంపాలని ప్రయత్నించిన మరో యూద మహిళను ఆయన క్షమించారు.

2012.indd 2 11/5/12 5:03 PM



బీదలకు, అవసరార్థులకు సహాయం చేసే విషయంలో ఇస్లాం ముస్లిమేతరులను ఉపేక్షించలేదు. దివ్యఖుర్‌ఆన్ మరియు హదీసు గ్రంథాలలో ఖైదీల పట్ల ఉత్తమంగా వ్యవహరించడి అని బోధించబడింది. ఆ ఖైదీలు అధిక శాతం ముస్లిమేతరులే అయి ఉండేవారు. స్వయంగా మహా ప్రవక్త (స) ఏదయినా మంచి వంటకం, కూర వంటివి ఇంట్లో చేస్తే మొదట పొరుగున ఉన్న ముస్లిమేతరుల ఇళ్లకు పంపేవారు. వారికి ఆర్థిక అవసరం ఏమ యినా ఉంటే తాను ముందుండి వారి అవసరాన్ని తీర్చేవారు. వేళ విశేషాన్ని బట్టి వారికి కానుకలు కూడా పంపేవారు. రోజూ అక్కసుతో తన మీద చెత్త చెదారం పోసే ఓ మహిళ మంచాన పడితే ముందు తానే వెళ్ళి పరామర్శించారు. ఈ సంఘటనల దృష్ట్యా సద్ధతుల్ ఫిత్ర్ సయితం ముస్లిమేతర సోద
రులకు ఇవ్వవచ్చని, ఖుర్బానీ మాంసాన్ని కూడా వారికి పంచి పెట్టవచ్చు అని అభిప్రాయపడ్డారు. కొందరు ధర్మవేత్తలు. అలాగే అవసరార్థం ముస్లిమేతర సోదరులకు ప్రభుత్వ ఖజానా నుండి సహాయం అందించినదాఖ లాలు కూడా కోకొల్లలు.

కయ్యానికి కాలు దువ్వని, యుద్ధం చేయని ముస్లిమేతరుల ప్రాణం, మానం, ధనం ఇస్లాం దృష్టిలో ముస్లింల ప్రాణం, మానం, ధనం వంటిదే. **"ఏ ముస్లిమేతర సోదరుడయితే తన వాగ్దానాన్ని నెరవేరుస్తాడో నేను అతని వాగ్దానాన్ని గౌరవిస్తాను"** అని మహా ప్రవక్త ముహమ్మద్ (స) చెప్పడమే కాక, **"ఒక ముస్లిం వ్యక్తి ఒక 'జిమ్మీ' – ఇస్లామీయ పరిపాలనా పరిధిలో నివసించే ముస్లిమేతర సోదరుడ్ని హత్య చేస్తే అటువంటి ముస్లిం స్వర్గపు సువాసన కూడా ఆఘ్రాణించ లేదు"** అని హెచ్చరించాడు. ఆయన కక్షను, వివక్షను పాటించలేదు. ముస్లిం – ముస్లిమేతరుని ప్రాణాలు సమానమయినవి ప్రకటించారు. అంతే కాదు, ఒక స్వతంత్ర్య ముస్లిం రక్తానికి బదు లుగా ఎంత పరిహారం చెల్లించబడుతుందో అంతే రక్త పరిహారం ఒక ముస్లిమేతరునికి కూడా చెల్లించబడుతుం ది అని నిర్ణయించారు. ఒక ముస్లిం సొమ్మును దొంగలిస్తే ఏ శిక్ష పడుతుందో, ఒక ముస్లిమేతరుని ఆస్తిని దొం గలిస్తే కూడా అదే శిక్ష పడుతుంది. ఒక ముస్లిం నుండి తీసుకోబడిన బాకీని చెల్లించని పక్షంలో ఏ విధమ యినటువంటి చర్యలు తీసుకోబడతాయో అలాంటి చర్యలే ఒక ముస్లిమేరుని అప్పుని తీర్చని పక్షంలో సయితం తీసుకోబడతాయి. ఇదే పరంపర నలుగురు ధర్మ ఖలీఫాల కాలంలో సయితం అమలు పర్చబడింది. సారాయి, నిషిద్ధ జంతువుల మాంసం ఒక ముస్లిం దగ్గర ఉండి మరో ముస్లిం వాటిని పారేసినట్లయితే దానికి ఎలాంటి నిందారోపణ ఆ వ్యక్తిపై ఉండదు. కానీ అదే అవి మరో మతంలో ధర్మసమ్మతంగా పరగణించబడి, ఒక ముస్లి మేతర సోదరుని వద్ద ఆ వస్తులు ఉండగా ఒక ముస్లిం వాటిని వృధా చేసినట్లయితే వాటి ధర ఆ ముస్లిం చెల్లించాల్సి ఉంటుంది.

ఒక మతంగానీ, మత అవలంబీకులుగానీ–ఇతర మతావలంబీకుల పట్ల సమరస భావం కలిగి ఉండటం, వాటిని గౌరవిమచడం అనేది ప్రధానమయిన అంశం. **"ధర్మంలో ఎలాంటి బలవంతం, బలాత్కారం లేదు"**అని సైద్ధాంతిక పరంగా బలమయిన పునాదుల మీద ప్రతిపాదించిన తొలి ధర్మం ఇస్లాం మాత్రమే అనడంలో ఎలాంటి సందేహం లేదు. మహా ప్రవక్త ముహమ్మద్ (స) మదీనా వచ్చిన తర్వాత చేసుకున్న ఒప్పందం ప్రకా రం, ప్రతి ఒక్కరూ వారి మతం ప్రకారం నడుచుకోవడానికి పూర్తి స్వేచ్ఛ కలిగి ఉంటారన్నది ప్రధానాంశం. ఇతర జాతులు, తెగలు, సముదాయాలు ఆరాధించే దైవాల గురించి చెడుగా ప్రస్తావించడాన్ని ఖుర్‌ఆన్ బహి రంగంగా వారించింది. అంతేక కాదు, ప్రతి జాతిలోనూ తన ప్రవక్తలను అల్లాహ్ పంపినట్లు ఖుర్‌ఆన్ ప్రకటిం చింది. కాబట్టి, ఇతర మార్గదర్శకుల, ప్రవక్తల, సంఘ సంస్కర్తల పట్ల గౌరవభావంతో మెలగాలనీ, వారి విష యంలో తమ నోటిని, ఆలోచనల్ని అదుపులో ఉంచుకోవాలనీ అది నొక్కి వక్కాణిస్తోంది. అలా ప్రజల చేత పూజలందుకుంటున్న వారు దైవప్రియులు, దైవప్రవక్తలు అయి ఉండవచ్చు అని కూడా తెలియజేస్తుంది. అలాగే ఇస్లామీయ పరిపాలనా సమాజంలో మైనారిటీల పర్సనల్‌లాకు అన్ని విధాల మద్దతు, రక్షణ ఉంటుంది.

ఇదే విధమయినటువంటి ఔదార్యాన్నే ఇస్లాం ముస్లిమేతరుల ప్రార్థనాలయాల విషయంలో సయితం కనబరు స్తుంది. మామూలు సమయంలోనే కాక, యుద్ధ సమయాల్లో సయితం ముసిలమేతరుల ఆరాధనాలయాలను గానీ, చర్చీలనుగానీ, అగ్నిపూజారుల మందిరాలనుగానీ కూల్చరాదని స్వయంగా ప్రవక్త (స) వారు ఆదేశించడ మేకాక, అటువంటి ఒక క్రైస్తవ బృందం మదీనా రాగా, వారిని మస్జిదె నబవీలో నివసింపజేయడమేకాక, వారు అక్కడ వారి పద్ధతిలో ప్రార్థన చేసుకునే సౌకర్యాన్ని కూడా కలుగజేశారు. మానవ మహోపకారి ముహమ్మద్ (స) వారి ఈ బోధనల, తర్వాతి కాలపు ధర్మఖలీఫాల ఆదర్శాల వెలుగులో ఇస్లామీయ ఫిఖహ్‌వేత్తలు ముస్లిమేత రుల పట్ల సమరస భావం, సోదరభావం సహనం కలిగి ఉండాలని, మత స్వేచ్ఛ ప్రతి వ్యక్తి జన్మ హక్కని తీర్మా నించడమే కాక, ముస్లిమేతర సోదరుని నుండి అన్యాయంగా కాజేయబడిన భూమిపై నమాజు చేయడంగానీ, మస్జిదు నిర్మించడంగానీ అధర్మం అని ఖరారు చేశారు. ఈ నేపథ్యంలో అలోచనాపరులయిన వారు – **'ఇస్లాం మానవాళి ఎదుర్కొంటున్న సకల సమస్యలకు పరిష్కారమేగానీ, సమస్య కాదు; కాజాలదు'** అన్న అక్షర సత్యం గురించి సునిశితంగా ఆలోచిస్తారని ఆశిస్తున్నాము....!



2012.indd 3 11/5/12 5:03 PM

ధర్మోపదేశం

ఫహీమ్ సయ్యద్



ధర్మం – అది రక్షక కవచం. దాన్ని విస్మరిస్తే శిక్షిస్తుంది. దాన్ని స్మరిస్తే రక్షిస్తుంది. అనంత శుభాల్ని కురుపిస్తుంది. చేతిలో చిల్లి గవ్వ లేని వ్యక్తి మొదలు చేతి నిండా డబ్బులు గల వ్యక్తి వరకూ అందరూ కృషితో రుషుల, మహాపురుషుల జాబితాలో స్థానం సంపాదించుకోగలరు.ఎన్నో మానవ జీవితాల్ని దగ్గరగా గమనించిన తర్వాత అర్థమయ్యేది ఏమిటంటే, ధర్మాన్ని తెలుసుకోవడం, తెలిసిన తర్వాత స్వీకరించేందుకు సాహసించడం, స్వీకరించాక దాని ప్రకారం నడుచుకోవడం, నడుచుకుంటూ నష్టాలొచ్చినా, కష్టాలొచ్చినా దాన్ని నిలుపుకోవడం సాహసోపేతమయిన కార్యం; ధీరోదాత్తులకే అది సాధ్యం.

ధర్మం గురించి మనిషికి బోధించిన ఆద్యులు ప్రవక్తలు. ఆ ప్రవక్తలందరిలో అంతిమ దైవప్రవక్త ముహమ్మద్ (స). ఆయనపై ధర్మం పరిపూర్ణం గావించబడింది. ఆయన మరణానంతరం ధర్మాన్ని, ధర్మ శాస్త్రాన్ని ప్రపంచానికి తెలియజేస్తూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అనేక పుస్తకాలు వచ్చాయి. ఒక్కో ఇమాముది ఒక్కో కోణం. ప్రతి కోణం ముఖ్యమైనదే. ఒక్కో మస్లక్ ఒక్కో ధార్మిక కోణాన్ని విడమరచి చెబుతుంది. వారు ప్రతిపాదించిన ప్రతి సూత్రం పనికొచ్చేదే. ఇవేవీ మనిషిని రాత్రికిరాత్రే నేరుగా స్వర్గ శిఖర భాగానికి చేర్చవు. ధర్మం ఏమిటో, అధర్మం ఏమిటో, దేని పరిణామం ఎలా ఉంటుందో విడమరచి చెబుతాయి అంతే.ఎలా నడుచుకుంటే స్వర్గానికి చేరుకోగలమో విశదపరుస్తాయి అంతే. ధనానికన్నా గొప్పది ధర్మం. అయితే, ధనంతో ముడి పడి ఉన్న సమస్యలు కూడా చాలానే ఉన్నాయి. ఇల్లు కట్టుకోవాలి, పిల్లలకి విద్యా బుద్ధులు నేర్పించాలి, వైద్యం చేయించుకోవాలి, నలుగురికి సహాయపడాలి అంటే ధనం అవసరమేగా! **'పైసాలోనే పరమాత్మ'** అని చెప్పే వారూ లేకపోలేదు. అలా అని ధనాన్నే దైవంగా చేసుకోవడం, అలౌకికానందంతో హారతులు పట్టడం ఎంత వరకు సమంజసం? ధనం మన ఖర్చులకు, మన అవసరాలకు పనికొస్తే, ధర్మం, ఆ ఖర్చు శ్రేయస్కర పరిధుల్ని, ఖర్చు చేసే పద్ధతుల్ని నిర్దేశిస్తుంది. మనిషిలో ధన వ్యామోహం చోటు చేసుకోకుండా కాపాడుతుంది. ఒక్క మాటలో చెప్పాలంటే ధర్మం సూర్యుడయితే, ధనం మనిషి నీడ వంటిది. మనిషి ధర్మం వైపు సాగిపోతే ధనం అతని వెంట ఉంటుంది. మనిషి ధర్మాన్ని వీడి ధనంవైపు మొగ్గు చూపితే అది అందకుండాపారి పోతుంది. పారిపోతుందనడం లోని పరమార్థం అతనికి దక్కదు అని కాదు. ఏ అండ ఉండని అంతిమ దినాన అది ఏ విధంగానూ అతనికి పనికి రాదు. పైగా దానిమీద మోజు పెంచుకుని, యుక్తాయుక్తాలను వీడి, న్యాయాన్యాయాలనుపెడ చెవిన పెట్టి బ్రతికిన వారిని అది మహా సర్పమయి యమయాతనలకు గురి చేస్తుంది. ఆ విషయాని కొస్తే మనిషి ఎంత సంపాదించినా చచ్చాక తోడు తీసుకెళ్ళేది చిల్లిగవ్వ కూడా కాదుగా! అతను చేసుకున్న పాపపుణ్యాలే అతనికుంటాయి అంతే. ధనం ఇహ లోక జీవితాన్ని సుఖంగా గడపడానికి సహాయ పడుతుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. అయితే, దాన్ని ధర్మ పద్ధతిలో సంపాదించి, ధర్మ పరిధిలో ఖర్చు పెడితేగాని అది పరలోక మోక్షాని కి ఉపయోగ పడదు. ధర్మం ఏ ఒక్క వర్గానికి, ప్రాంతానికి చెందిన సొత్తు కాదు.ధర్మం అందరిది. ధర్మాన్ని పాటించడం, ధర్మ విధుల్ని నిర్వర్తించడం ఏకొందరి బాధ్యత కాదు; అందరిది. మహా తెలివివంతులుమొదలు, మామూలు స్థాయి తెలివి గల వారి వరకు, బాగాచదువుకున్న వారు మొదలు అక్షరం ముక్క రాని వారి వరకు,బలవంతులు మొదలు బలహీనుల వరకు, కుబేరులు మొదలు కార్మికులు, కూటికి లేని వారి వరకు– ధర్మాన్ని తెలుసుకునే, ప్రశ్నించే, పాటించే హక్కు అందరికీ ఉంటుంది. ఉండితీరాలికూడా. ఫలానా ప్రాంతంలో పుడితేనో, ఫలానా యూనివర్సిటిలో చదువుకుంటేనో, ఫలానా కులంలో జన్మిస్తేతేనో, ఫలానా భాష మాట్లాడితేనో, ఫలానా వేషధారణ కలిగి ఉంటేనో, ఫలానా రంగు కలి గుంటేనో, పురుషులైతేనో, పెద్దవారయితేనో మాత్రమే ధర్మాన్ని, ధర్మ గ్రంథాన్ని చదవాలి. పాటించాలన్న రూలేం లేదు. ఓటు బ్యాంకు కోసం, నోటు బ్యాంకు కోసం వీటి అవసరం ఏ మేరకు ఉన్నా, ధర్మాన్ని నిష్ఠగా పాటిచడానికి వీటన్నింటితో పని లేదు. మరి అవసరమైనవి ఏమిటంటే..ధర్మాన్ని తెలుసుకోవాలన్న తపన, ధర్మాన్ని ఎలా పాటించాలన్న స్పష్టత! ఆ స్పష్టతే ధర్మాధర్మాల మధ్య విభ జన రేఖ. ఆ మాత్రం అవగాహన ఉంటే మన అధ్యాత్మికలక్ష్యం సగం నెరవేరినట్లే. మిగతా యాభై శాతాన్ని సాధించడానికి కార్యాచరణ అవసరం. ప్రణాళిక, వ్యూహం... దానికి ఏ పేరయి నా పెట్టుకోవచ్చు. కొంత మందిలో ధర్మాన్ని పాటించాలన్న, నిష్ఠగా జీవింతాలన్న తపన ఉంటుందిగానీ, ఎలా, ఏ పరిధిలో అన్న స్పష్టత ఉండదు. అలాంటివారే ఎంతో నిష్ఠతో జీవిస్తున్నట్లు మనకు కనబడినా దర్గాల దగ్గరకెళ్ళి మొకరిల్లుతారు. పీరు బాబాల కోసం ఎగబడతారు. మోసపోతారు.

మరికొందరుంటారు; గుంట నక్కలు – వీరు సమయం కలిసొస్తే తమల్ని తాము బాబాలుగా ప్రకటించుకొన్ని పట్టపగలే నిలువు దోపిడికి పాల్పడతారు. ప్రజల్ని అన్ని విధాలా కొల్ల గొడతారు. వారి రక్తమాంసాలతోనే వ్యాపారం చేస్తారు. ఆ వ్యాపార కేంద్రాల్నే పవిత్ర క్షేత్రాలుగా ప్రచారం చేస్తారు.

ధర్మం మీద అపారమైన ప్రేమ ఉంటే సరిపోదు ...ప్రాథమిక సూత్రాలు తెలుసుకోకుండా వీణ మీటితే అపస్వరాలు పలికినట్లు, ధర్మం విషయంలో సయితం ప్రాథమిక పరిజ్ఞానమే లోపిస్తే అపసవ్యతలు చోటు చేసుకొని అపమార్గం పాల్జేస్తాయి. అఖీదయే ధర్మానికి అసలైన పునాది. అర్కానుల్ ఈమాన్ ఏమిటో, అర్కానుల్ ఇస్లాం ఏమిటో, కలిమా అర్థం ఏమిటో తెలుసుకోకుండా ధర్మాన్ని పాటించిన ఏ వ్యక్తీ ఎంతో కాలం సత్య బాటన నడవలేడు. ఏ రంగానికయినా, ఏ వ్యాపారానికయినా ఈ సూత్రమే వర్తిస్తుంది.

2012.indd 4 11/5/12 5:04 PM



నష్టదాయకమయిన ధర్మం ఎక్కడా ఉండదు. ధర్మం వల్ల కలిగే ప్రయోజనం దాని గురించి మనకున్న స్పష్టత మరియు చిత్తశుద్ధితో దాన్ని పాటించడం మీద ఆధార పడి ఉంటుంది.



దురదృష్టకరం ఏమిటంటే బాగా ధార్మిక విద్యార్జన, ప్రాపంచిక విద్యార్జన గరిపినవారు, మంచీ చెడుల విచక్షణ ఉన్నవారు కూడా ధర్మాన్ని రక్షగా కాక, అదో దైవం తమపై విధించిన శిక్షగా భావిస్తున్నారు. నిజంగా నిశితంగా మనం పరిశీలించినట్లయితే ధర్మానికంటూ మనం పెట్టే పెట్టుబడి మనకే చెందుతుంది, మనకే చేరుతుంది. మనం ధర్మ పద్ధతిలో మన కోసం, మన వారి కోసం మనం వెచ్చిస్తున్నది ఆవగింజంతటిదయినా అందులో చిత్తశుద్ధి ఉంటే మహా పర్వత రూపంలో తిరిగి మా వద్దకు వస్తుంది.

ఇప్పుడిప్పుడే చదువు పూర్తి చేసుకొని సంపాదించడంలో బిజీగా ఉన్న ఒక కుమారుడు ముదిమి దశకు చేరుకున్న అమ్మానాన్నలకు వారికిష్టమయిన వస్తువులు కొనిపెట్టాడానుకోండి. అదీ పెట్టుబడే. స్వర్గసౌధాలకు పెట్టే పెట్టుబడి. **'తల్లి పాదాల చెంత స్వర్గం ఉందని, తండ్రి స్వర్గపు ద్వారం అని, వారిరువురి ప్రసన్నతలోనే దైవ ప్రసన్నత దాగుంద'**ని దైవప్రవక్త (స) నొక్కి వక్కా ణించారు. భార్యాపిల్లలపై పెట్టే పెట్టుబడి ఇహంలో జీవన మకరందాన్ని, పరంలో శాశ్వత కీర్తిని తెచ్చి పెడుతుంది. **'నీ భార్యకు, నీ సంతానానికి నీవు పెట్టే ముద్దలో సయితం నీకు పుణ్యం ఉంది'** అని స్వయంగా ప్రవక్త (స) వారు సెలవియ్యడమే కాక, **'సజ్జన సంతానం మరణానంతరం కూడా పనికొస్తుంది. రేపు ప్రళయ దినాన కూడా వారి కారణంగా తల్లిదండ్రుల్ని కీర్తికిరీటాలు తొడిగించి సన్మానించడం జరుగుతుంద'**ని తెలియజేశారు.

ఓ పది లక్షలు పెట్టి వైద్య శిబిరాలు నిర్వహించామనుకోండి, లేదా ఓ 10 కోట్లు పెట్టి అనాథల, అభాగ్యుల, వితంతువుల సంక్షేమ క్షేత్రాలు నిర్మించామనుకోండి – దాన్ని అల్లాహ్ తనకు ఇవ్వబడిన రుణంగా అంగీకరించి ఉత్తమ రీతిలో దాన్ని తిరిగిస్తాడని, అలా చేయడం స్వయంగా అల్లాహ్‌ను సేవించుకున్నట్టే అవుతుందని, అటువంటి బృహత్తర కార్యం వల్ల అల్లాహ్ ఎంతో ప్రసన్నుడవుతాడని, తన దాసుల అవసరాలు తీర్చడంలో నిమగ్నుడయి ఉండే దాసుని అవసరాలు స్వయంగా తానే తీరుస్తాడని దైవప్రవక్త (స) వారు పలు ప్రవచనాల ద్వారా రూఢీ అవుతుంది.

అదే ఏ ఉమ్రాకో, హజ్జ్‌కో వెళ్ళామనుకోండి – అది మన పాప ప్రక్షాళన కోసం పనికొస్తుంది. **'ఒక ఉమ్రా మరో ఉమ్రాకి మధ్య, ఒక జుమా మరో జుమా మధ్య జరిగే పాపాలను ప్రక్షాళిస్తాయ'**న్నారు ప్రవక్త (స).

ఓ హదీసు గ్రంథాన్ని,ఒక ఖుర్ఆన్ గ్రంథాన్ని మన కొసమే కాక మస్జిద్‌కొచ్చేవారు చదివేందుకు కొన్నామనకోండి అవి మనో వికాసానికి, పుణ్యానికి కారణభూతం అవుతాయి. మనం చేసే ఈ సత్కార్యాలు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో మానసికంగానో, ఆధ్యాత్మికంగానో సానుకూల ప్రభావాన్ని చూపుతాయి. ధర్మాన్ని పాటించడం ద్వారా లభించే ప్రయోజనాల్ని ధనంతో కొనలేము కదా!

ఇకపోతే ధార్మిక విద్యనుచదివే విద్యార్థులు, చదివించే తల్లిదండ్రులు మూడు రకాలుగా ఉంటారు. నాసి రకం, మధ్య రకం, నాణ్యత గలవారు. ఈ మూడు వర్గాల్లో నాసిరకం తల్లిదండ్రులు నాసిరకపు ఆలోచనల్నే తమ పిల్లలకిచ్చి ధార్మిక పాఠశాలలకు పంపుతారు.వీరు ఏదోలా చదివి..ఏదోకటి చేసుకు బ్రతకాలి అన్న పరిధి దాటవు వీరి లక్ష్యాలు. చదువు పూర్తవడమే ఆలస్యం ఇక పులులు, సింహాలు, తోడెళ్లు లాగా జన వాసాల మీద పడి వారి ఇహాన్ని పరాన్ని భ్రష్టు పట్టిస్తూ ధర్మాన్ని ధనార్జన మార్గంగా చేసుకుని సిగ్గు లేకుండా బ్రతికేస్తారు. వీరు ఊబి నేలను పోలి ఉంటారు. ఇక మధ్య రకం విద్యార్థులు ఒకరిని మోసం చేసి బ్రతకాలన్న ఉద్దేశ్యం లేకపోయినా వారి ఆర్జించిన విద్య వల్ల వారికి, వారి కుటుంబానికి ఏ మేరకు ప్రయోజనం కలుగుతుందన్న విషయాన్ని ప్రక్కన పెడితే ప్రజలకు మాత్రం వీరి వల్ల ఎలాంటి ధార్మిక ప్రయొజనం చేకూరదు. ఆ దిశగా వారు ఆలోచించరు కూడా. అంటే వీరు ధార్మిక విద్యార్జన గరిపారుగానీ, ధర్మాన్ని తమ కోసం గానీ, ఇతరుల కోసం గానీ శుభప్రదమయినదిగా భావించలేదు.

ఒకవేళ వీరికి సంతానం కలిగి మంచి ఆర్థిక స్తోమత ఉన్నా వారు తమ పిల్లలను ధార్మిక పాఠశాలల్లో మాత్రం చేర్చే సాహసం చేయరు. వారి దృష్టిలో ధార్మిక పాఠశాలలో పడిన శ్రమ, నేర్చుకున్న విద్య ఒక వృధా ప్రయాస తప్ప మరేమీ కాదు. ఒకవేళ అదృష్టవశాత్తు ధార్మిక సేవలు అందించే సువర్ణవకాశం వచ్చినా మొత్తుకుంటూ పని చేస్తారేగానీ మన స్ఫూర్తిగా పని చెయ్యరు. అంతర్జాతీయ వేదికపై ధర్మం, ధర్మావలంబీకులు పడరాని పాట్లు పడుతున్నా పట్టనట్టుగా ఉండి పోతారు తప్ప తమవంతు కర్తవ్యంగా ఏదయినా నివారణ, నిరసన చర్యలు చేపడదామన్న ఆలోచన కూడా వీరి మెదళ్లలో మెదలదు. అంటే వీరు ప్రత్యక్షంగా ఒకరికి కీడు తలపెట్టక పోయినా మేలు చేసే సదవకాశాన్ని సయితం వదులుకుంటారు.

(మిగతాది 17వ పేజీలో)

2012.indd 5 11/5/12 5:04 PM




మనిషి బహిరంగ శత్రువు షైతాన్

ముహమ్మద్ ఉమర్ (రాజశేఖర్)

అల్లాహ్ ఆకాశాలను, భూమి వాటి మధ్య ఉండే సృష్టినంతటిని సృష్టించి అల్లాహ్ తన దూతలను అందరిని సమావేశపరచి, నా పవిత్రతను, నా గొప్పతనాన్ని కొనియాడి, నా ఆరాధన చేయుటకోసమై కుళ్ళిన మట్టి యొక్క ఎండిన గారతో ఒక మానవుణ్ణి సృష్టించబోతున్నాను అని అల్లాహ్ అన్నప్పుడు దానికి దూతలు భూవ్యవస్థను అస్తవ్యస్తం చేసి రక్తం చిందించేవాణ్ణి నియమించబోతున్నావా? ప్రభూ! మేము నీ స్తోత్రం చేస్తూ నీ గొప్పతనాన్ని కొనియాడుతూ నీ పవిత్రనామం స్మరిస్తూనే ఉన్నాము కదా అని విన్నవించుకున్నారు. దానికి అల్లాహ్ మీకు తెలియనివన్నీ నాకు తెలుసు అని సమాధానం పలికాడు. తరువాత మట్టితో మానవుణ్ణి తయారు చేసి అందులో ఆత్మను ఊదాడు. ఆయనే ఆదం (అ). తరువాత ఆదం(అ)కి భూమి ఆకాశాల వాటి మధ్యగల వాటన్నింటి పేర్లు నేర్పాడు. వాటన్నింటిని దూతలకు చూపించి మీరు చెప్పేదే నిజమైతే వీటి పేర్లు కాస్తా నాకు చెప్పండి? అని అల్లాహ్ వారిని అడిగాడు. వారందరు కడు వినమ్రులై ఇలా అన్నారు: ప్రభూ! దోషరహితుడవు నీవే. నీవు తెలిపినది తప్ప మాకు మరేమి తెలియదు. వాస్తవంగా సర్వం తెలిసిన వాడవు సర్వాన్ని అర్థం చేసుకోగల వాడవు నీవే.అప్పుడు అల్లాహ్, ఆదం (అ)తో ఈ వస్తువుల పేర్లను నీవు వారికి తెలుపు అన్నాడు. ఆదం (అ) వారికి వాటి పేర్లన్ని తెలుపగానే, అల్లాహ్ ఇలా ప్రకటించాడు: భూమ్యాకాశాలలో మీకు గోప్యంగా ఉన్న సత్యాలన్నీ మీరు ప్రకటించేవి మీరు దాచేవీ అన్నీ నాకు తెలుసనీ నేను మీకు చెప్ప లేదా? అని. తరువాత అల్లాహ్ తన దూతలందరితో ఈ మానవుడు ఆదం (అ) కి మీరంతా సాష్టాంగపడండి (తలవంచండి) అని అన్నాడు అప్పుడు అందరూ సాష్టాంగ పడ్డారు. కాని జిన్నాతులకు చెందిన ఇబ్లీస్ (షైతాన్) తప్ప. సాష్టాంగ పడేవారితో చేరటానికి తిరస్కరించాడు. అప్పుడు అల్లాహ్ ఇబ్లీస్! నీకేమయిందని నీవు సాష్టాంగపడేవారిలో చేరలేదేమిటి? ఇబ్లీసు ఇలా అన్నాడు: కుళ్ళినమట్టి యొక్క ఎండిన గారతో నీవు సృష్టించిన ఈ మానవుడికి సాష్టాంగ పడటం నాకు తగిన పని కాదు. నీవు నన్ను అగ్నితో సృష్టించావు ఈ మానవుడి కంటే నేనే శ్రేష్ఠుని కావున నేను ఈ మానవుడికి సాష్టాంగ పడను. అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు: "సరే, అయితే వెళ్ళిపో ఇక్కడి నుంచి ఎందుకంటే నీవు నా ఆజ్ఞ తిరస్కరించి దుర్మార్గుడివై శాపగ్రస్తుడయ్యావు. ఇక తీర్పు దినం వరకూ నీపై శాపం ఉంటుంది". ఇబ్లీసు ఇలా విన్నవించుకున్నాడు: ప్రభూ! అలాగైతే మానవులందరూ మళ్ళీ లేపబడే రోజు వరకూ నాకు వ్యవధి ప్రసాదించు. అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు: "ఆ రోజు వరకు నీకు వ్యవధి ఇవ్వ బడుతుంది. ఆరోజు వచ్చే సమయం మాకు తెలుసు". ఇబ్లీసు (షైతాన్) ఇలా చెప్పాడు 'ప్రభూ! నేను వారి కొరకు మనస్సులను మోహింపజేసే విషయాలను భూమిలో చూపించి వారికి (ఆదం సంతానానికి) వాటిపై వ్యామోహం పెంచి వారందరిని మార్గభ్రష్టులుగా చేస్తాను. నీవు ప్రత్యేకంగా ఎన్నుకున్న నీ దాసులను తప్ప'. అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు: "నన్ను చేరే తిన్నని మార్గం ఇదే. నిస్సందేహంగా నా నిజమైన దాసులపై నీ అధికారం సాగదు. నీ అధికారం కేవలం నిన్ను అనుసరించే మార్గభ్రష్టులపై మాత్రమే సాగుతుంది. ఎవరైతే నా విధేయతకు దూరమై నా ఆరాధన చేయకుండా నేను చెప్పిన ఆదేశం ప్రకారం నడవకుండా నీ అడుగుజాడలో నడచి మార్గభ్రష్టులౌతారో వారందరిని నిన్ను కలిపి వాగ్దానం చేయబడిన నరకాగ్నిలో నింపుతాను. తరువాత అల్లాహ్ ఆదం (అ) యొక్క ప్రక్కటెముకతో ఒక స్త్రీని సృష్టించెను ఆమే ఆదం (అ) గారి భార్య హవ్వా (అ). తరువాత అల్లాహ్ ఈ విధంగా అన్నాడు: 'ఓ ఆదం(అ)! ఈ అనంత స్వర్గంలో మీరు ఎక్కడైనా ఉండండి. అన్ని రకాల పండ్లు ఫలాలు తినండి కానీ ఈ వృక్షం దరిదాపులకు కూడా పోకండి. ఇది నా ఆజ్ఞ. చూడు ఇతడు (షైతాన్) నీకు, నీ భార్యకు శత్రువు కనుక జాగ్రత్త! ఇతడు మిమ్మల్ని స్వర్గం నుండి బహిష్కరింప చేసే పన్నాంగాలు పన్నుతాడేమో! వాడి మాయకు మీరు లోనవద్దు. మీరు ఇక్కడి నుంచి దూరమైతే ఆపదల పాలౌతారు. ఇక్కడ మీకు చాలా సౌకర్యాలు ఉన్నాయి. పస్తులుండరు, దిగంబరులుగాను ఉండరు, దప్పిక, ఎండా మిమ్మల్ని వేధించదు అని అల్లాహ్ చెప్పాడు.కాని షైతాన్ వారిని మోసం చేశాడు ఇలా అన్నాడు: మీకు శాశ్వత జీవితాన్ని అంతం కాని సామ్రాజ్యాన్ని ఇచ్చే వృక్షాన్ని మీకు చూపనా? ఈ వృక్ష ఫలాన్ని తినండి అని చెప్పి వారిని తన మాయలో పడవేశాడు. షైతాను మాయకు లోనై వారు ఉభయులు (భార్యా భర్తలు) ఆ వృక్షఫలాన్ని తినేశారు. ఆ వృక్ష ఫలం తిన్న వెంటనే వారి మర్మాంగాలు బహిర్గతమయ్యాయి. వారిరువురు స్వర్గపు టాకులతో తమను తాము కప్పుకోసాగారు. వారు తన ప్రభువైన అల్లాహ్ పట్ల అవిధేయత చూపారు రుజుమార్గం తప్పారు. అప్పుడు అల్లాహ్ ఈ విధంగా ఆజ్ఞాపించాడు: ఓ ఆదం! షైతాన్ మాయకు లోనై మీకు మీరే అన్యాయం చేసుకున్నారు. ఇక మీరంతా ఇక్కడి నుండి దిగిపోండి, మీరు ఒకరికి ఒకరు శత్రువులు. ఒక పరిమిత కాలం వరకు మీరు భూలోకంలో ఉండి జీవితం గడపవలసి ఉంది. ఆదం (అ) గారి వేడుకోలును అల్లాహ్ మన్నించాడు. అంతే కాదు అతనిని (ఆదం)ను ఎన్నుకుని మార్గదర్శకత్వాన్ని ప్రసాదించాడు.

(మిగాతది 11వ పేజీలో)

2012.indd 6 11/5/12 5:04 PM



మర్యమ్‌ప్రవక్త ఈసా (అ) గారి మాతృమూర్తి (అలైహస్సలామ్)

ప్రవక్త జకరియా(అ)గారి భార్య సోదరికి ఒక కుమార్తె ఉంది. ఆమె పేరు హన్నా. ఆమెకు ఇమ్రాన్‌తో పెళ్ళయ్యింది. ఇమ్రాన్ ఇస్రాయీల్ నాయకుల్లో ఒకరు. ఈ దంపతులకు చాలా సంవత్సరాల వరకు సంతానం కలగ లేదు. బిడ్డలను ఎత్తుకున్న తల్లుల్ని చూసినప్పుడల్లా పిల్లల కోసం ఆమె హృదయం పరితపించేది. ఇలా చాలా సంవత్సరాలు గడచి పోయాయి. అయినా ఆమెలో సంతానం గురించి ఆశ మాత్రం సజీవంగా ఉండేది. ఏదో ఒక రోజున అల్లాహ్ తనకు సంతానం ప్రసాదిస్తాడన్న నమ్మకం ఆమెలో ఉండేది. తన సంతానాన్ని అల్లారు ముద్దుగా పెంచుకోవా లని కలలు కనేది. ఆమె తనకు సంతానం ప్రసాదించమని దేవుడికి మొరపెట్టుకుంది. భూమ్యాకాశాల ప్రభువైన అల్లాహ్‌ను ప్రార్థించేది. తనకు సంతానాన్ని ప్రసాదిస్తే, ఆ సంతానాన్ని జెరుసలేంలోని దైవ గృహం సేవలో ఉంచుతానని ఆమె మొక్కుకుంది. అల్లాహ్ ఆమె ప్రార్థన విన్నాడు. ఆమె మొర ఆలకించాడు. ఆమెకు సంతానాన్ని ప్రసాదించాడు. ఆమె కడుపులో పసిబిడ్డ పెరగడం ప్రారంభమైంది. ఆమె ఆనందానికి పట్టపగ్గాల్లేవు. అల్లాహ్‌కు శతవిధాల కృతజ్ఞతలు అర్పించుకుంది. ఆమె భర్త ఇమ్రాన్ కూడా చాలా సంతోషించారు. దేవునికి ధన్యవాదాలు తెలుపుకున్నారు.

కాని ఆమె గర్భంతో ఉన్నప్పుడే ఆమె భర్త చనిపోయారు. ఆమె ఎంతగానో రోదించింది. తమకు పుట్టబోయే బిడ్డను చూడక ముందే చనిపోయిన దురదృష్టం ఇమ్రాన్‌ది. చివరకు ఆమెకు ఆడబిడ్డ పుట్టింది. ఆమె మరలా దేవునికి మొర పెట్టుకుంటూ, "ప్రభూ! నాకు ఆడబిడ్డను ప్రసాదించావు. ఆడబిడ్డ మగబిడ్డవంటిది కాదు. నా బిడ్డను నేను మర్యమ్,భక్తురాలు అని పేరు పెట్టాను. ఆమెను, ఆమె సంతానాన్ని నువ్వు షైతాన్ బారి నుంచి కాపాడాలని నేను కోరుకుంటున్నాను" అని ప్రార్థించింది.హన్నాకు ఒక సమస్య ఎదురయ్యింది. ఆమె తనకు పుట్టబోయే బిడ్డను దైవ గృహం సేవకు అర్పిస్తానని మొక్కుకుంది. కాని ఆడపిల్లలను అక్కడ అనుమతించడం జరగదు. ఆమె ఈ విషయమై చాలా ఆందోళన చెందసాగింది. ఆమె సోదరి భర్త జకరియా (అ) ఆమెకు ధైర్యం చెప్పేవారు. దైవానికి ఆమె గురించి తెలుసనీ, ఆమెకు పుట్టిన ఆడబిడ్డ గురించి కూడా దైవానికి తెలుసనీ, ఆమె దేవునికి సేవకు ఎలా అర్పితమైంది కూడా దేవునికి తెలుసనీ ఆయన నచ్చజెప్పేవారు. అందువల్ల ఆమె తన బిడ్డను ఒక వస్త్రంలో చుట్టి దైవ గృహం పెద్దలకు అప్పగించింది. ఆడబిడ్డ కావడం వల్ల ఆమె సంరక్షణ బాధ్యత ఎవరికి అప్పగించాలన్నది దైవగృహం పెద్దలకు ఒక సమస్యగా మారింది. తాము ఎంతగానో అభిమానించే, తమకు ఇష్టమైన తమ నాయకుడి అనాధ బిడ్డ సంరక్షణ బాధ్యత స్వీకరించడానికి చాలా మంది ముందుకు వచ్చారు. అప్పుడు జకరియా (అ) మాట్లాడుతూ: "దైవగృహంలో మిగిలిన వారందరికన్నా నేను ఈ బిడ్డకు సమీప బంధువును. కాబట్టి నేను ఆమె సంరక్షణ పట్ల మిగిలిన వారందరి కన్నా ఎక్కువ శ్రద్ధ తీసుకుంటానని" తెలిపారు.

అప్పట్లో వివాదాలు పరిష్కరించుకోవడానికి లాటరీ వేసే పద్ధతి ఆచరించేవారు. ఇప్పుడు కూడా అదే పద్ధతి ప్రకారం లాటరీ వేశారు. బిడ్డ సంరక్షణ బాధ్యత స్వీకరిస్తామని ముందుకు వచ్చిన వారందరికీ ఒక్కొక్క గడ్డిపోచను ఇవ్వడం జరిగింది. ఆ గడ్డి పోచను నదిలో వేయాలనీ, ఎవరి గడ్డిపోచ మునిగి పోకుండా తేలుతూ ఉంటుందో వారే సంరక్షణ బాధ్యత తీసుకోవాలని నిర్ణయించారు.ఒక్క జకరియా వేసిన గడ్డిపోచ తప్ప మిగిలిన వారందరి గడ్డి పోచలు నదిలో మునిగిపోయాయి. ఆ తర్వాత అందరూ ఈ నిర్ణయానికి కట్టుబడి జకరియా (అ)ను సంరక్షకునిగా అంగీకరించారు.

దైవగృహంలో మర్యమ్ వద్దకు మిగిలిన వాళ్ళెవ్వరూ వెళ్ళకుండా జకరియా (అ) అక్కడ ఒక గదిని కట్టించారు. ఆమె పెరిగి పెద్దవసాగింది. ఎక్కువ సమయం దైవారాధనలో గడుపసాగింది. జకరియా (అ) రోజూ వచ్చి ఆమెకు కావలసినవి ఇచ్చి వెళుతుండేవారు. ఈ విధంగా అనేక సంవత్సరాలు గడచిపోయాయి. ఒక రోజు జకరియా (అ) అక్కడికి వచ్చేసరికి అక్కడ తాజా ఫలాలు కనబడ్డాయి. వాటిని చూసి జకరియా (అ) చాలా ఆశ్చర్యపోయారు. ఎందుకంటే ఆయన వాటిని తీసుకు రాలేదు. మరొకరు వచ్చే అవకాశం లేదు. (కొందరు దివ్య ఖుర్‌ఆన్ వ్యాఖ్యాతల ప్రకారం, ఆ కాలంలో లభించే అవకాశం లేని ఫలాలు ఆమె వద్ద జకరియాకు కనబడ్డాయి). ఆయన ఆశ్చర్యంగా ఈ ఫలాలు ఎక్కడి నుంచి వచ్చాయని ప్రశ్నించారు. ఆమె జవాబిస్తూ, ఈ ఫలాలు అల్లాహ్ వద్ద నుంచి వచ్చాయనీ, అల్లాహ్ తాను తలచుకున్న వారికి ఏమైనా ఇస్తాడని జవాబు చెప్పింది. ఈ మాటలు విన్న జకరియాకు అల్లాహ్ మర్యమ్‌కు ఉన్నత హోదా ఇచ్చాడనీ, మిగిలిన మహిళలు ఎవ్వరికీ లభించని ఉత్కృష్ట హోదా మర్యమ్‌కు లభించిందని అర్థమయింది. అప్పటి నుంచి జకరియా (అ) ఆమె వద్ద మరింత అధిక సమయం గడుపుతూ ఆమెకు దైవ ధర్మాన్ని బోధించేవారు. ఈ విధంగా మర్యమ్ ఒక ధర్మపరాయణు రాలైన మహిళగా, అల్లాహ్‌ను రాత్రింబవలు స్తోత్రం చేసే మహిళగా ఎదిగారు.

(చదవండి దివ్యఖుర్‌ఆన్: 3: 33-47, 4:156, 19:16-34, 21:91, 66:12)

2012.indd 7 11/5/12 5:04 PM

నిస్సందేహంగా నేను అల్లాహ్ దాసుడను

ప్రవక్త ఈసా (అలైహిస్సలాం)

మర్యమ్ దైవగృహంలో ఆరాధనలో ఉన్నప్పుడు ఒక దైవదూత పురుషుని రూపంలో ఆమె ముందు ప్రత్యక్షమయ్యాడు. ఆమె భయంతో వణుకుతూ అక్కడి నుంచి పారిపోవడానికి ప్రయత్నించింది. "నీవే గనుక దేవునికి భయ పడే వానివైతే (ఇక్కణ్ణుంచి వెళ్ళిపో), నేను నీ నుంచి అల్లాహ్ శరణు కోరుతున్నాను"అంటూ దేవుణ్ణి ప్రార్థించింది. దైవదూత ఆమెను ఉద్దే శించి మాట్లాడుతూ, "భయపడవద్దు. నీకెలాం టి ప్రమాదమూ లేదు. నేను నీ ప్రభువు పంప గా వచ్చిన దూతను మాత్రమే. నన్ను ప్రభువు నీ వద్దకు పంపాడు. నీకు సన్మార్గ దైన ఒక కుమారుణ్ణి ప్రసాదించడానికి" అన్నాడు.



వారు కేవలం సంపదను కూడ బెట్టడం లో మునిగి పోయారు. ఆరాధనాలయాల నిర్మాణం పేరిట ప్రజల నుంచి భారీ మొత్తంలో డబ్బు వసూలు చేసేవారు, కాని ఆ సొమ్ము యావత్తు తమ స్వార్థం కోసం ఉపయోగించుకునేవారు.

ఈ మాటలు విని మర్యమ్ నిర్ఘాంతపోయింది. ఆమె దైవదూత చెప్పిన మాటలకు అభ్యంత రం వ్యక్తం చేస్తూ, **"నాకు కుమారుడు ఎలా పుడతాడు. నన్ను ఏ పురుషుడూ తాక లేదే. నేను శీలం లేని దాన్ని కాదు"** అన్నారు. దైవ దూత ఆమెకు సమాధానమిస్తూ, అలాగే అవు తుంది. నీ ప్రభువుకు ఇది చాలా తేలిక. ఆయన నీ కుమారుడిని మానవాళికి ఒక నిద ర్శనంగా, అల్లాహ్ తరపున కారుణ్యంగా తయారు చేస్తాడని చెప్పాడు. ఈ మాటలు పలికిన దైవదూత అదృశ్యమయ్యాడు.

ఆందోళన

దైవదూత రాక వల్ల మర్యమ్ (అ) చాలా ఆందోళనకు గురయ్యారు. నెలలు గడచిన కొద్దీ ఆమె ఆందోళన ఎక్కువయ్యింది. భర్త లేకుండా బిడ్డకు జన్మనివ్వడం ఎలా? ఎలా సమాధానమిచ్చుకో గలదు? ఆమెలో మరో ప్రాణి ఊపిరి పోసుకుంటుందన్న విషయం త్వరలోనే ఆమెకు తెలిసి వచ్చింది. ఆమె బరువెక్కిన హృదయంతో దైవగృహాన్ని వదలి నజరేత్‌కు వెళ్ళిపోయారు. నజ రేత్ పట్టణంలోనే ఆమె జన్మించారు. ప్రజలకు దూరంగా ఒక చిన్న ఇంట్లో ఆమె నివసించసా గారు. కాని భయం, ఆందోళన ఆమెను వదలిపెట్టలేదు. ఆమె ఒక ఉన్నత కులీన కుటుంబాని కి, ధర్మపరాయణుల కుటుంబానికి చెందిన స్త్రీ. ఆమె కుటుంబ చరిత్ర ఘనమైనది. ఆమె తండ్రి ని చెడ్డవాడిగా చెప్పే ధైర్యం ఎవరూ చేయలేదు. ఆమె తల్లిని ఎవరూ వ్రేలెత్తి చూపలేదు. కాని ఇప్పుడు ఆమె గురించి ప్రశ్నించే వారికి ఏమని జవాబు చెప్పగలదు. ఇలా కొన్ని నెలలు గడచి పోయాయి. ఆమె ఈ మానసిక ఒత్తిడిన భరించలేకపోయారు. గర్భంలో బిడ్డను మోస్తూ ఆమె నజరేత్‌ను విడిచిపెట్టి వెళ్ళిపోయారు. ఎక్కడికి వెళ్ళాలన్నది ఆమెకు తెలియదు. ఎక్కడికో అక్కడికి ఈ ప్రాంతం నుంచి, ఈ వాతావరణం నుంచి దూరంగా వెళ్ళి పోవాలని బయలు దేరారు.

పురుటి నొప్పులు: అలా బయలుదేరిన ఆమె ఎక్కువ దూరం వెళ్ళక ముందే పురిటి నొప్పులు ప్రారంభమయ్యా యి. ఆమె ఒక చెట్టును ఆనుకుని కూర్చుండిపోయారు. అక్కడే ఆమె ఒక మగ శిశువుకు జన్మ నిచ్చారు. అందమైన ఆ శిశువు ముఖాన్ని తదేకంగా చూడసాగారు. తండ్రి లేకుండా ఆ శిశువు ను ఈ లోకంలోకి తీసుకు వచ్చినందుకు ఆమెకు చాలా బాధ కలిగింది. ఆమె చాలా విచారంగా, **"ఇదంతా జరక్క ముందే నేను చనిపోయి ఉంటే ఎంత బాగుండేది?"** అనుకున్నారు. హఠాత్తుగా ఆమెకు ఒక స్వరం వినిపించింది. **"దుఖించవద్దు, నీ ప్రభువు ఇక్కడి కి సమీపంలో ఒక సెలయేరును ఏర్పాటు చేశాడు. ఇక ఆహారం విషయానికి వస్తే, ఈ ఖర్జూ రం చెట్టు మొదలు పట్టుకుని ఊపితే ఖర్జూరాలు రాలతాయి. వాటిని తిని, సెలయేటి నీరు తాగి నీవు కోల్పోయిన బలాన్ని తిరిగి పొందు. సంతోషంగా ఉండు. నీవు చూస్తున్నది అల్లాహ్ శక్తి సామర్థ్యాల ప్రభావాన్ని. వాటి వల్ల ఎండిపోయిన ఖర్జూరం చెట్టు నీ కోసం ఫలాలను ఇస్తోంది."** అని ఆ స్వరం పలికింది. దేవుని తరపున వినిపించిన ఆ స్వరం ఆమెకు ధైర్యాన్నిచ్చింది. ఆమె స్వచ్ఛ మైన నడవడికకు, వ్యక్తిత్వానికి ఇది నిదర్శనం. ఆమె తిరిగి పట్టణానికి వెళ్ళాలని నిర్ణ యించుకున్నారు. కాని ఆమెలోని భయాలు మళ్ళీ ఆమెను చుట్టుముట్టాయి.

అప్పుడే జన్మించిన శిశువు మాట్లాడడం: ఆమె ప్రజలకు ఏమని జవాబు చెప్పగలదు? అని ఆమె పడుతున్న ఆందోళనను పోగొట్టే నిమిత్తం ఓ స్వరం వినబడింది: "నీవు ఎవరినైనా కలిస్తే వారితో..దేవుని కోసం నేను ఈ రోజు ఉపవాసం ఉంటున్నాను. ఈ రోజు ఎవరితోనూ మాట్లాడను" అని. పలకాలని చెప్పాడు. ఆమెలోని భయాలు చాలా వరకు తగ్గిపోయాయి.

ఆమె అనుకున్నట్లే, పట్టణ ప్రజలు ఆమెను, ఆమె ఒడిలో ఉన్న బిడ్డను అనుమానంగా చూడడం ప్రారంభించారు. ఆమెను నిందించడం ప్రారంభించారు. "ఓ హారూన్ సోదరి! (ప్రవక్త హారూన్, ఆమెకు పూర్వీకుడు). నువ్వు చేసింది మహాపాపం. నీ తండ్రి చెడ్డవాడు కాదే, నీ తల్లి చెడ్డది కాదే" అంటూ నిలదీయడం ప్రారంభించారు. ఆమె తన నోటిపై వ్రేలు ఉంచుకుని తన బిడ్డ వైపు సైగ చేసింది. వారు ఆశ్చర్యంగా, "పసిబిడ్డతో మేం ఎలా మాట్లాడగలం?" అన్నారు. కాని వారిని ఆశ్చర్యానికి గురిచేస్తూ ఆ శిశువు స్పష్టంగా మాట్లాడడం ప్రారంభించింది. "నేను అల్లాహ్ దాసుడను. అల్లాహ్ నాకు గ్రంథాన్ని ఇచ్చి నన్ను ప్రవక్తగా చేసి పంపాడు" అని పలికాడు.

2012.indd 8 11/5/12 5:04 PM

ఆ బిడ్డ విశిష్టమైనదని ప్రజలు గ్రహించారు. అల్లాహ్ తాను అనుకున్నది జరగడానికి కేవలం 'అయిపో' అంటే చాలు. ఆయన తలచినది జరిగిపోతుందని తెలుసుకున్నారు. కాని ఇదంతా ఒక కనికట్టు విద్యగా భావించినవారు కూడా కొందరు ఉన్నారు. అయితే, ఈ పరిణామం తర్వాత మర్యమ్ (అ) నజరేత్‌లో ఎలాంటి వేధింపులు లేకుండా నివసించడం సాధ్య పడింది.

పవక్త పదవికి సంబంధించిన మరిన్ని నిదర్శనాలు

ప్రవక్త క్రీస్తు (అ) పెరిగి పెద్దయిన కొద్దీ ఆయన ప్రవక్త పదవికి సంబంధించి మరిన్ని నిదర్శనాలు బహిర్గతం కాసాగాయి. ఆయన తన స్నేహితులతో మాట్లాడుతూ,వారి కొరకు వారి ఇంట ఎలాంటి భోజనం సిద్ధంగా ఉన్నదో చెప్పే వారు. వారు ఎక్కడ ఏది దాచి ఉంచారో కూడా చెప్పే వారు. ఆయన పాఠాలు నేర్చుకుంటున్నప్పుడు చాలా శ్రద్ధగా వినేవారు. తనకు నేర్పబడిందంతా కంఠస్థం చేసేవారు. ఆయన తన ఉపాధ్యా యులను ప్రశ్నించి ప్రతిదీ తెలుసుకునేవారు.

పన్నెండు సంవత్సరాల వయసులో ఉన్నప్పుడు ఆయన తన తల్లితో కలసి జెరుసలేం వెళ్ళారు. ఆయన అక్కడ ఆరాధనాలయంలో తిరుగుతూ, రబ్బీలు(యూద మతబోధకులు) చేస్తున్న బోధన లను అక్కడి జన సమూహంతో పాటు కలసి విన్నారు. అక్కడ ఉన్న వారందరూ పెద్దలే. పెద్ద వారి మధ్య కూర్చుని మత విషయాలు వినడానికి ఆయన ఏమాత్రం సంకోచించలేదు. మత బోధకుల ఉపన్యాసాలు శ్రద్ధగా విన్న తర్వాత ఆయన ఆసక్తిగా ఎన్నో ప్రశ్నలు అడిగి వారి నుంచి జవాబులు తీసుకున్నారు. తన అభిప్రాయాలు నిర్మొహమాటంగా తెలిపారు. ధైర్యంగా ప్రశ్నలు అడిగి, తన అభిప్రాయాలు తెలుపుతున్న ఆ బాలుని చూసి రబ్బీలు కాస్త కలవరపడ్డారు. ఆయన అడి గిన ప్రశ్నలకు వారి వద్ద జవాబులు లేవు. వారు ఏం చెప్పాలో తెలియని పరిస్థితికి గురయ్యారు. ఆయన ప్రశ్నలు అడక్కుండా అడ్డుకోవడానికి,ఆయన నోరు విప్పకుండా చేయ డానికి వాళ్ళు ప్రయత్నించారు. కాని ప్రవక్త క్రీస్తు (అ) వారి ఎత్తుగడలు సాగనివ్వలేదు. తన అభిప్రాయాలను నిర్మొహమాటంగా తెలియజేశారు. ఈ వాగ్వివాదంలో ఆయన ఎంతగా నిమ గ్నమై పోయారంటే, ఆయనకు తాను ఇంటికి తిరిగి వెళ్ళ వలసి ఉందన్న విషయం కూడా గుర్తు కు రాలేదు.

ఈలోగా ఆయన తల్లి ఆయన కోసం వెదికి, ఆయన స్నేహితులతో కలసి ఇంటికి వెళ్ళిపోయి ఉంటారని భావించి తమ ప్రాంతానికి తిరుగుముఖమయ్యారు. కాని ఇంటికి వచ్చి చూస్తే ఆయన లేరు. ఆమె తిరిగి జెరుసలేం వచ్చి ఆయన కోసం వెదకడం ప్రారంభించారు. చివరకు ఆరాధనాలయంలో మత బోధకుల మధ్య, వారితో మాట్లాడుతూ ఆయన కనబడ్డారు. ఆయన చాలా మామూలుగా, మతచర్చలు ఎప్పటినుంచో చేస్తున్న వ్యక్తి మాదిరిగా ఎలాంటి బిడియం లేకుండా వారి మధ్య కూర్చుని మాట్లాడుతూ కనబడ్డారు. మర్యమ్ (అ) ఆయన్ను చూసి నిశ్చితంగా ఊపిరి పీల్చుకుని, తనను హైరానాకు గురి చేసినందుకు మందలించారు. ఆయన జవాబిస్తూ, మతపెద్దలతో చర్చల్లో మునిగి తాను సమయాన్ని మరచిపోయారని అన్నారు.

జిబ్రయీల్ రాక

ప్రవక్త క్రీస్తు (అ) ముప్పయి సంవత్సరాల వయసుకు చేరుకున్న తర్వాత దైవ దూత జిబ్రయీల్ ఆయన వద్దకు వచ్చి ఇంజీల్ గ్రంథాన్ని ఇచ్చారు. దైవ గ్రంథమైన ఇంజీల్, అంతకు ముందు అరుదెంచిన ప్రవక్తల గ్రంథాలను, అంతకు ముందు అవతరించిన దైవసందేశాలను అన్నింటినీ ధృవీకరించిన గ్రంథం. కాని అప్పటికి యూదులు తమ ప్రవక్త మూసా (అ) తీసుకువచ్చిన తౌరాత్ గ్రంథానికి చాలా దూరమైపోయారు. వారు కేవలం సంపదను కూడ బెట్టడంలో మునిగి పోయారు. ఆరాధనాలయాల నిర్మాణం పేరిట ప్రజల నుంచి భారీ మొత్తంలో డబ్బు వసూలు చేసేవారు, కాని ఆ సొమ్ము యావత్తు తమ స్వార్థం కోసం ఉపయోగించు కునేవారు.

అయితే, పునరుజ్జీవనాన్ని (మరణానంతరం మళ్ళీ బ్రతికించబడడాన్ని), తీర్పు దినాన్ని విశ్వసించే ఒక వర్గం కూడా వారిలో ఉండేది. అలాగే, బహిరంగంగా మాత్రం చాలా ధర్మపరా యణుల్లా, దైవభీతి కలవారిగా నటిస్తూ, తమ వ్యక్తిగత జీవితాల్లో అన్ని విధాల చెడుల్లో కూరుకుపోయిన వర్గం కూడా ఉండేది.

ప్రవక్త ఈసా (అ) తన సందేశ ప్రచార ఉద్యమాన్ని ప్రారంభించారు. అల్లాహ్ మార్గానికి ప్రజల ను ఆహ్వానించడం మొదలుపెట్టారు. యూదులు కూరుకు పోయిన చెడుల గురించి వివరిస్తూ వారిని మందలించేవారు. యూద మత పెద్దల ద్వంద్వ ప్రమాణాలను విమర్శించే వారు. వారి నైతిక పతనం పట్ల వారిని హెచ్చరించేవారు. కాని యూద మత పెద్దలు ప్రవక్త ఈసా హితబోధ ను పెడచెవినపెట్టారు.

పైగా ఆయనకు శత్రువులై పోయారు. తమ విలాసవంతమైన జీవితాలకు ప్రమాదం ముం చుకు వచ్చిందని భయపడ్డారు. సత్యాన్ని అణ చివేయడానికి అన్ని విధాల ఎత్తు గడలకు పాల్పడ్డారు. అలాంటి ఎత్తుగడల్లో ఒకటేమి టంటే, ప్రవక్త ఈసాను ఆయన ప్రవక్త పదవి కి సంబంధించి నిదర్శనాలు చూపమని అడ గడం.

ప్రవక్త క్రీస్తు ప్రదర్శించిన మహత్యాలు

ప్రవక్త ఈసాకు అల్లాహ్ మహత్యాలు ప్రద ర్శించే శక్తిని ప్రసాదించాడు. ఆయన మట్టితో ఒక పక్షిని తయారు చేసి దానిలోకి ఊదారు. అల్లాహ్ అభీష్టంతో ఆ మట్టి పక్షి ప్రాణం పోసుకుంది. ఆయన గ్రుడ్డివారికి చూపు వచ్చే లా చేశారు. చెవిటి వారికి వినికిడి శక్తి వచ్చే లా చేశారు. కుష్ఠ వ్యాధిగ్రస్తులకు వ్యాధి నయమయ్యేలా చేశారు. మరణించినవారు ప్రాణం పోసుకునేలా చేసి చూపించారు. ఇవన్నీ ఆయన అల్లాహ్ అభీష్టంతో మాత్రమే చేసి చూపించగలిగారు. కుష్ఠ వ్యాధిగ్రస్తులకు వ్యాధి నయమయ్యేలా చేశారు. మరణించిన వారు ప్రాణం పోసుకునేలా చేసి చూపిం చారు. ఇవన్నీ ఆయన అల్లాహ్ అభీష్టంతో మాత్రమే చేసి చూపించగలిగారు. ఇన్ని మహత్యాలు చేసి చూపించినప్పటికీ చాలా మంది ఆయన్ను విశ్వసించే బదులు ఆయన్ను మంత్రగానిగా ఆరోపించారు.

> "నిశ్చయంగా నేను అల్లాహ్ దాసుడను. అల్లాహ్ నాకు గ్రంథాన్ని ఇచ్చి ప్రవక్తగా చేసి పంపాడు"

అయితే ప్రవక్త క్రీస్తు బోధనలు కొందరిని ఆక ట్టుకున్నాయి. ఒక చిన్న సమూహం ఆయన బోధనలను విని ఆయన్ను విశ్వసించింది. కొంతకాలం తర్వాత ప్రవక్త క్రీస్తు(అ) తన వ్యతిరేకులను బహిరంగంగా ఎదుర్కోవాల ని నిర్ణయించుకున్నారు. ఆ రోజు పండుగ రోజు. యూద మత పెద్దలు అందరూ జెరుసలేంలో సమావేశమై ఉన్నారు. పెద్ద బహిరంగ సభను ఉద్దేశించి వారు ప్రసం గించడానికి వచ్చారు. ఆ బహిరంగ సభను ఉద్దేశించి ప్రవక్త ఈసా(అ)ప్రసంగించారు. ఆయన ప్రసంగం అందరినీ ఆకట్టుకుంది. ఈ పరిణామం యూద మత పెద్దలను తీవ్రంగా అసహనానికి గురిచేసింది.ఎలాగై నా ప్రవక్త క్రీస్తును వదిలించుకోవాలని భావించారు. **(ఇంకా ఉంది)**

2012.indd 9 11/5/12 5:04 PM

ఇస్లాం, ముస్లింల గురించి అవగాహన-3

"ప్రస్తుతం నా కాలంలో ఉన్న తౌరాతు గ్రంథోపదేశాలను ధ్రువపరచటానికి నేను వచ్చాను. ఇంకా, పూర్వం మీకు నిషేధింపబడిన కొన్ని వస్తువుల విషయంలో అనుమతి ఇవ్వడానికి వచ్చాను. చూడండి నేను మీ ప్రభువు నుండి మీ వద్దకు సూచనను తీసుకువచ్చాను. కనుక అల్లాహ్‌కు భయపడండి, నన్ను అనుసరించండి. అల్లాహ్ నాకూ ప్రభువే, మీకూ ప్రభువే. కనుక మీరు ఆయన దాస్యాన్నే చెయ్యండి. ఇదే రుజుమార్గం." (దివ్యఖుర్‌ఆన్-3:50)

ప్రవక్త (స) ఇలా సెలవిచ్చారు:

"అల్లాహ్ తప్ప వేరెవరూ ఆరాధ్యులు కారనీ, ఆయనకు భాగస్వాములు లేరనీ, ప్రవక్త ముహమ్మద్(స) ఆయన ప్రవక్త అనీ, ఈసా (అ) కూడా ఆయన ప్రవక్త అనీ, దైవ ఆజ్ఞ ద్వారా కన్య మరియమ్ గర్భం దాల్చిందనీ, ఆయన నుంచే ఆ ఆత్మ వచ్చిందనీ, స్వర్గనరకాలు ఆయన సృష్టించి నవే అని విశ్వసించేవారిని దైవం స్వర్గంలో కి ఆహ్వానిస్తాడు." (బుఖారి)


ఇస్లాంలో కుటుంబ జీవన ప్రాముఖ్యత

సమాజానికి కుటుంబమే పునాది. స్థిరమైన కుటుంబ వ్యవస్థే సమాజానికి ప్రశాంతత, భద్రత అందించగలదు. కుటుంబ సభ్యుల ఆధ్యాత్మిక భావాలు వృద్ధి చెందడానికి సయితం స్థిరమైన కుటుంబమే ప్రధానం. పిల్లలను కుటుంబానికి పెన్నిధిగా తలచి, పెళ్ళిళ్ళయ్యే వరకు తల్లి దండ్రుల పర్యవేక్షణలో ఉంచే సుస్థిర కుటుంబాలవల్లే సమాజంలో సామరస్యం పరిఢవిల్లు తుంది. అందుకే ముస్లింలు సుస్థిరమైన కుటుంబ వ్యవస్థకు ఎంతో ప్రాధాన్యతనిస్తారు.

ముస్లిము మహిళల స్థానం ఏమిటి?

వివాహం అయినా కాకున్నా మహిళలకు స్వతంత్ర స్థానం ఉంటుందని ఇస్లాం ధర్మం చెబుతుంది. ఆమెకు సంపాదించే హక్కు, ఆస్తిని సమకూర్చుకునే హక్కు ఇస్లాం ప్రసాదించింది. పెళ్ళి సమయంలో వరుడు ఇచ్చే మెహర్, ఇతర ఆదాయము, ఆస్థులను ఆమె తన స్వంత ఖర్చులకు వినియోగించుకునే స్వేచ్ఛ ఉంది. మహిళల కు ఇస్లామ్ మరెన్నో హక్కులు ఇచ్చింది. ఉదాహరణకు - వరుణ్ణి స్వీకరించే/తిరస్క రించే హక్కు, భర్తకు విడాకులు ఇచ్చే హక్కు, పునర్వివాహము చేసుకునే హక్కు మొదలగునవి. తన భర్త ఇంటి పేరుని కాకుండా తన పుట్టింటి పేరునే వాడుకునే స్వేచ్ఛ కూడా ముస్లిం మహిళలకు ఉంది.

ముస్లిం స్త్రీ పురుషులు హుందాగా వస్త్రధారణ చేయాలని ఇస్లాం బోధిస్తుంది. స్త్రీలను వేధింపు లు, వేరే ఇబ్బందుల నుండి రక్షించటానికి పరాయి వాతావరణంలోకి అడుగు పెట్టేటప్పుడు సురక్షిత వస్త్రధారణ ఇస్లాం నిర్దేశించింది. స్త్రీల బాగోగులు చూసుకునే విషయంలో దైవప్రవక్త (స) ఇలా సెలవిచ్చారు:



ఇస్లాం ధర్మంలో నమాజు తర్వాత రెండవ ముఖ్య కర్తవ్యం తల్లిదండ్రుల కు సేవ చేయడమే. పిల్లల సేవలు పొందడం వారి హక్కు. వయోభారం వల్ల వారు కష్టదాయకంగా మారినా, వారి స్వయం కృతాపరాధం అంటూ వారిని కసరుకొనరాదు, చిరాకు ప్రదర్శించరాదు.

యేసుక్రీస్తు (అ)ను ముస్లిములు గౌరవిస్తారా?

ముస్లిములు యేసుక్రీస్తు (ఈసా) (అ)ను గౌరవిస్తారు. అంతేకాక ఆయన మారురాక (సెకండ్ కమింగ్) కోసం ఎదురు చూస్తారు. ముస్లిములు ఆయనను దైవ ప్రవక్తలలో ఒకరి గా విశ్వసిస్తారు. ముస్లిములలో ఎవరైనా సరే క్రీస్తును ఆయన పేరు ఈసా తరువాత 'అలై హిస్సలాం' అని గౌరవంగా పిలుస్తారు.ఆయన కన్య మరియమ్ (అ) కు పుట్టిన దైవ ప్రవక్త అని విశ్వసిస్తారు. ప్రపంచంలోని సమస్త జీవ రాసులలో అత్యంత ఔన్నత్యం గల మహిళ మర్యమ్ (అ) అని భావిస్తారు.

దివ్య ఖుర్‌ఆన్‌లో ఆమె గురించి ఇలా ఉంది:

"దైవదూతలు వచ్చి మరియమ్‌తో ఇలా అన్నారు: "మరియమ్! అల్లాహ్ నిన్ను ఎన్ను కున్నాడు. నీకు పరిశుద్ధతను ప్రసాదించాడు. ప్రపంచ మహిళలందరిపై నీకు ప్రాధాన్యత నిచ్చి నిన్ను తన సేవ కొరకు ఎన్నుకొన్నాడు."

(దివ్య ఖుర్‌ఆన్-3:42)

తండ్రి లేకుండా ఆదమ్ (అ) సృష్టించబడి నట్లుగానే, ఈసా (అ) కూడా అద్భుత రీతిలో జన్మించారు. చూడండి:**'అల్లాహ్ దృష్టిలో ఈసా (అ) పోలిక, ఆదమ్ (అ) లాంటిదే. అల్లాహ్ ఆదమ్‌ను మట్టితో చేసి 'ఉనికిలోకి రా' అని ఆజ్ఞాపించాడు. అతను ఉనికిలోకి వచ్చాడు.'**

(దివ్యఖుర్‌ఆన్-3:59)

"అల్లాహ్ తాను కోరినది సృష్టిస్తాడు. ఆయన ఏమి చెయ్యాలని నిర్ణయించినా, దాన్ని కేవలం **'అయిపో'** అంటాడు. అంతే, అది అయిపో తుంది." (దివ్య ఖుర్‌ఆన్-3:47)

ఈసా (అ) తన సందేశ ప్రచార సమయంలో అనేక అద్భుతాలు చేశారు. దివ్య ఖుర్‌ఆన్‌లో కూడా ఆయన ఇలా అన్నారని ఉంది:

"నేను మీ ప్రభువు నుండి మీ వద్దకు సూచన ను తీసుకువచ్చాను. మీ ముందే నేను మట్టితో పక్షి ఆకారంగల ఒక బొమ్మను తయారుచేసి దానిలోకి శ్వాస ఊదుతాను.అది అల్లాహ్ ఆజ్ఞ తో పక్షి అవుతుంది. నేను అల్లాహ్ ఆజ్ఞతో పుట్టు గ్రుడ్డిని, కుష్టురోగిని బాగుచేస్తాను. అయన అనుజ్ఞతో మృతులను బతికిస్తాను."

(దివ్య ఖుర్‌ఆన్-3:49)

ప్రవక్తలు, ఈసా (అ) కానీ, ముహమ్మద్(స) కానీ దైవం ఒక్కడే అన్న ప్రాథమిక సూత్రాన్ని మార్చడానికి రాలేదు. కాకపోతే దేవుడు ఒక్కడే అని పూర్వం ప్రవక్తలు చెప్పిన సత్యాన్ని పున రుద్ఘాటించడానికే వారు వచ్చారు. ఈసా (అ) ఇలా చెప్పారని దివ్యఖుర్‌ఆన్‌లో ఉంది:

2012.indd 10 11/5/12 5:04 PM

"మీలో ఎవరయితే తమ సతీమణి పట్ల అత్యుత్తమ రీతిలో వ్యవహరిస్తారో వారే అత్యుత్తమ ముస్లింలు."

ముస్లిములందరికీ చాలా భార్యలుంటారా?

ఇస్లాం ధర్మం అన్ని సమయాలలోనూ అన్ని సమాజాలలోనూ ఆచరణీయం కాబట్టి అన్ని సాంఘిక అవసరాలకు కుదిరేట్టుగా ధర్మశాస్త్రం ఉంటుంది. ఇస్లాంలో వధువు ఇష్ట వ్యతిరేకంగా ఏ పెళ్ళీ జరగ జాలదు. వితంతువులకూ పునర్వివాహ హక్కు ఉంది. స్త్రీలు వివాహ వయస్సు మీరిపోయినా, వితంతు వివాహం చేయదలచినా 'అప్పటికే ఒక భార్య ఉన్న' పురుషుణ్ణి వివాహం ఆడే అవకాశం ఉంది. స్త్రీలు స్వయంగా అంగీకరించకపోతే పురుషులు రెండు వివాహాలు చేసుకోవటం అసంభవం. అయినప్పటికీ రెండవ వివాహానికి ఇస్లాం క్లిష్టమైన షరతులు పురుషుడిపై పెడుతూనే ఒకే భార్య ఉండటమే మెరుగని హితబోధ చేస్తుంది. ఏది ఏమైనా ఏ పురుషుడూ నాలుగు కంటే ఎక్కువ వివాహాలు చేసుకోవడం పూర్తిగా నిషేధించబడింది. చరిత్రలో ఈ విధంగా భార్యల సంఖ్యకు పరిమితి విధించిన మొదటి గ్రంథం ఖుర్‌ఆన్.

పెద్దలను ముస్లిములు ఎలా చూసుకుంటారు?

ఇస్లాం ప్రకారం సమాజంలో వృద్ధాశ్రమాలు అంటూ ఉండవు. నేటి రాకెట్ యుగంలో కూడా ముస్లిములు వృద్ధ తల్లితండ్రులను ఎంతో గౌరవంగా, శ్రద్ధగా చూసుకొంటారు. వారికి సేవ చేయడం తమ కర్తవ్యంగా, దానివల్ల తమకు పుణ్యం ఆధ్యాత్మికంగా దైవప్రసన్నత కలుగుతుందని భావిస్తారు. వృద్ధ తల్లిదండ్రుల కోసం ప్రార్థించడమే కాదు, వారి కోసం కృషి చేయాలనీ, చిన్నతనంలో తమ బాగోగుల పట్ల త్యాగనిరతి, అత్యంత శ్రద్ధ కనబరచిన తల్లిదండ్రుల కోసం పాటు పడాలని దైవం (అల్లాహ్) ఆదేశిస్తున్నాడు. ముఖ్యంగా తల్లికి ఎంతో ఉన్నత స్థానం కల్పించాడు. **'తల్లిపాదాల క్రింద స్వర్గం ఉందని'** ప్రవక్త (స) గారు చెప్పారు. తల్లిదండ్రులు వృద్ధులవుతే ముస్లిములు వారి పట్ల ప్రేమ, గౌరవం, సేవాభావంతో వ్యవహరించాలి.

ఇస్లాం ధర్మంలో నమాజు తర్వాత రెండవ ముఖ్య కర్తవ్యం తల్లిదండ్రులకు సేవ చేయడమే. పిల్లల సేవలు పొందడం వారి హక్కు. వయోభారంవల్ల వారు కష్టదాయకంగా మారినా,వారి స్వయం కృతాపరాధం అంటూ వారిని కసురుకొనరాదు, చిరాకు ప్రదర్శించరాదు. దివ్యఖుర్‌ఆన్‌లో ఇలా చెప్పబడింది:


"నీ ప్రభువు ఇలా నిర్ణయించేశాడు: మీరు కేవలం ఆయనను తప్ప మరెవరినీ ఆరాధించకండి. తల్లిదండ్రులతో మంచితనంతో వ్యవహరించండి. ఒకవేళ వారిలో ఒకరు గాని, ఇద్దరుగాని ముసలివారైపోతే వారి ముందు విసుగ్గా "ఉఫ్" అని కూడా అనకండి. వారిని కసురుకుంటూ సమాధానం ఇవ్వకండి. వారితో గౌరవప్రదంగా మాట్లాడండి. మృదుత్వమూ, దయాభావమూ కలిగి వారి ముందు వినమ్రులై ఉండండి. వారికోసం ఇలా ప్రార్థిస్తూ ఉండండి. "ప్రభూ! బాల్యంలో వారు నన్ను కారుణ్యంతో, వాత్సల్యంతో పోషించినట్లు వారిపై కూడా నీవు కరుణ జూపు". (దివ్య ఖుర్‌ఆన్ - 17:23-24)

మృత్యువును ముస్లిములు ఎలా పరిగణిస్తారు?

ముస్లిములు ఇహలోక తాత్కాలిక జీవితాన్ని, రాబోయే శాశ్వత పర లోక జీవితానికి పరీక్ష వంటిదని భావిస్తారు. అందరమూ మరణించాల్సిన వారమేనని, ప్రపంచం అంతం అయిన తర్వాత దైవం (అల్లాహ్) ఒకే సారి తిరిగి బ్రతికించి వారు చేసిన మంచి చెడుల ప్రకారం శాశ్వత స్వర్గం లేదా నరక శిక్షను విధిస్తాడు అని దృఢంగా విశ్వసిస్తారు.ముస్లిములలో ఎవరైనా చనిపోయినప్పుడు అతడి లేక ఆమె భౌతికకాయానికి కుటుంబ సభ్యులు స్నానం చేయించి శుభ్రమైన తెల్లని బట్టని చుట్టి వీలైతే అదే రోజున చిన్నపా టి ప్రార్థన చేసి ఖననం చేస్తారు. ఈ తంతును తమ బంధువులకు అంతిమ సేవగా మాత్రమే కాక తామూ ఈ లోకంలో కొద్దికాలమే జీవించనున్నామని గుర్తు చేసుకోవడానికి వినియోగిస్తారు. **"మరణానంతరం కూడా ఒక వ్యక్తికి మూడు విషయాలు ప్రయోజం కలిగిస్తాయనీ, అవి: అతడు దీర్ఘకాల ప్రయోజనార్థం చేసిన సత్కార్యాలు (చెట్లు నాటించటం, బావులు త్రవ్వించటం, సత్రం నిర్మించటం వగైరా), అతడు బోధించిన జ్ఞానం, అతడి సంతానం చేసే సత్కార్యాలు"** అని ప్రవక్త(స) గారు సెలవిచ్చారు.

(6వ పేజీ మిగతా భాగం)


ఆదం హవ్వాల సంతానమే మన మందరం. అల్లాహ్ మానవునికి ప్రపంచ చరాచర సృష్టి అంతటిలో అన్నింటిపైనా అధికారం ప్రసాదించాడు. ఆరంభంలో ఆదం (అ) ఆయన గారి సంతానం ఏకదైవారా ధన చేస్తూ అల్లాహ్ అభీష్టం ప్రకారం నడుచుకునే వారు తరువాత కొంత కాలానికి ఆయన సంతానంలో కొందరు షైతాను మాయకు లోనై బహు దైవారాధన (షిర్క్) చేస్తూ విశ్వ ప్రభువు ప్రసాదించిన మార్గదర్శకత్వాన్ని విస్మరించి అపమార్గానికి లోనైనప్పుడల్లా విశ్వ ప్రభువు ఆయా కాలాలలో ప్రతి జాతి వారి దగ్గరకు అల్లాహ్ ప్రవక్తలను పంపాడు వారు మొదట ఆదం (అ) మొదలుకొని అంతిమ సందేశహరుడు ముహమ్మద్ (స) వరకు. వారందరూ మానవాళిని ఏకదైవారాధన వైపునకే పిలిచారు. ఆయన్నే పాప మన్నింపు కోసం వేడుకోమన్నారు. ■





సమాజానికి కుటుంబమే పునాది. స్థిరమైనకుటుంబ వ్యవస్థే సమా జానికి ప్రశాంతత, భద్రత అందించగలదు. కుటుంబ సభ్యుల ఆధ్యాత్మిక భావాలు వృద్ధి చెందడానికి సయితం స్థిరమైన కుటుంబమే ప్రధానం.

2012.indd 11 11/5/12 5:04 PM



8. ఇస్‌హాఖ్ బిన్ రాహ్వేహ్ (రహ్మాలై)

ఈయన హదీసుల ఇమాముగానే గాక, హదీసుల గొప్ప హాఫిజ్ (సంస్మర్త)గా కూడా ప్రసిద్ధి చెందారు. నీసాపూర్‌కి చెందినవారు. నీసాపూర్ విద్వాంసులుగానే గాక, సమకాలీన ప్రాక్ ప్రదేశాల 'షేఖ్'గా ఖ్యాతి గడించారు. "ఇరాఖ్‌లో ఇస్‌హాఖ్ బిన్ రాహ్వేతో సమ ఉజ్జీ కాగల మరో వ్యక్తిని నేను చూడలేద"ని ఇమామ్ అహ్మద్ (రహ్మాలై) కితాబు ఇచ్చారు. "స్థిరత్వం, జ్ఞాపక శక్తి, మేలిమి లాంటి విషయాలలో ఇస్‌హాఖ్ బిన్ రాహ్వే అబ్బుర పడదగ్గ వ్యక్తి" అని ఇమామ్ అబూహాతిం కొనియాడారు. ఇస్‌హాఖ్ బిన్ రాహ్వేహ్ హిజ్రీ 166లో జన్మించారు. వేరొక కథనం ప్రకారం హిజ్రీ 161లో పుట్టారు. హిజ్రీ 238 షాబాన్‌లో మరణించారు.

9. అహ్మద్ బిన్ ఇబ్రాహీం ఇస్మాయిలీ (రహ్మాలై)

ఈయన ఇమాముగా, హాఫిజ్‌గా, ఎన్నదగ్గ ఆలిమ్‌గా, షేఖుల్ ఇస్లాంగా సుప్రసిద్ధులు. పూర్తిపేరు అబూబక్ర్ అహ్మద్ బిన్ ఇబ్రాహీం బిన్ ఇస్మాయిల్ బిన్ అబ్బాస్ ఇస్మాయిలీ జుర్జానీ. తన స్వస్థలంలో ప్రఖ్యాత షాఫయి విద్వాంసునిగా పరిగణించబడ్డారు. ఆయన ఎన్నో ప్రామాణికమైన రచనలు చేశారు. వాటిలో ముస్నదె ఉమర్ (రజి) కూడా ఒకటి. ఈయన గురించి ఇమామ్ హాకిమ్ ఇలా అంటున్నారు: "ఇస్మాయిలీ తన కాలపు అరుదైన వ్యక్తుల్లో ఒకరు. హదీసువేత్తల, ధర్మవేత్తల నాయకుడు.సత్శీలం, ఉదార స్వభావంలో వారందరికీ మార్గదర్శకుడు." ఇస్మాయిలీ హిజ్రీ 277లో జన్మించారు. 94 సంవత్సరాల ప్రాయంలో – హిజ్రీ 371 రజబ్ నెలలో – తన నిజ ప్రభువును చేరుకున్నారు.

హదీసువేత్తలు

10. అహ్మద్ బిన్ అమ్ర్ బజ్జార్ (రహ్మాలై)

ఈయన ఇమాము, హాఫిజ్ మాత్రమేగాక గొప్ప విద్వాంసులు కూడా. పూర్తి పేరు అబూబక్ర్ అహ్మద్ బిన్ అమ్ర్ బిన్ అబ్దుల్ ఖాలిఖ్ బస్రీ. ఈయన అగ్రశ్రేణి ఇమాములలో ఒకరుగా భావించబడతారు. 'అల్ ముస్నదుల్ కబీర్', 'అల్ ఇలల్' అనే రెండు గ్రంథాలను రచించారు. ఇమామ్ తబ్రానీ, తదితర ఇమాముల దగ్గర విద్యనార్జించారు. ఈయన హిజ్రీ 292లో మరణించారు.

11.అహ్మద్ బిన్ హుసైన్ బైహఖీ(రహ్మాలై)

నీసాపూర్‌కు సమీపంలోనున్న బైహఖ్ పట్టణ వాసులు. అసలు పేరు అబూబక్ర్ అహ్మద్ బిన్ హుసైన్. ఎన్నదగ్గ ఇమాముగా, విద్వాంసునిగా, హదీసుల సంస్మర్తగా పేరు మోశారు. హిజ్రీ 374లో జన్మించారు. హిజ్రీ 458లో తనువు చాలించారు. షాఫయి ధర్మవేత్తలలో అగ్రజులుగా పరిగణించబడతారు. ఎన్నో రచనలు చేశారు. వాటిలో సునన కుబ్రా, సునన సుఘ్రా, అల్ మబ్సూత్, అల్ అస్మా వస్సిఫాత్ ఎన్నదగినవి. "ఈయన రచనలన్నింటినీ కలిపితే ఇంచుమించు వెయ్యి సంపుటాలవు తాయి" అని ఇమామ్ జహబీ వక్కాణించారు.

12. అబూ హాతిం ముహమ్మద్ బిన్ ఇద్రీస్ రాజీ (రహ్మాలై)

ఈయన అగ్రశ్రేణి హాఫిజ్‌గా, ఇమాముగా పేరుమోశారు. హిజ్రీ 195లో జన్మించారు. హిజ్రీ 277లో మరణించారు.హదీసుల ప్రామాణికతను నిర్ధారించే విద్యలో ఈయనకు మంచి ప్రవేశం ఉంది.

13. అబ్దుల్లాహ్ బిన్ అలీ బిన్ జారూద్ (రహ్మాలై)

అత్యుత్తమ శ్రేణికి చెందిన ఇమామ్ మరియు హాఫిజ్. ఈయన పూర్తి పేరు అబూ ముహమ్మద్ అబ్దుల్లాహ్ బిన్ ఆలీ బిన్ జారూద్ నీసాపూరీ. మక్కా సమీపంలో నివసించేవారు. "అల్ ముస్తఖా ఫిల్ అహ్కామ్" అనే గ్రంథాన్ని రచించారు. హిజ్రీ 307లో మరణించారు.

14. హారిస్ బిన్ అబూ ఉసామ (రహ్మాలై)

పూర్తిపేరు అబూ ముహమ్మద్ హారిస్ బిన్ అబూ ఉసామా ముహమ్మద్ బిన్ దాహిర్ తమీమి బుగ్దాది. ఈయన హాఫిజ్. 'ముస్నద్' అనే రచనను మొదలెట్టారు గాని పూర్తి చేయలేకపోయారు. ఈయన విశ్వాస నీయులని ఇబ్రాహీం హర్బీ, అబూ హాతింలు వక్కాణించారు. సత్యసంధులని ఇమామ్ దారె ఖుత్ని కితాబు ఇచ్చారు. ఈయన హిజ్రీ 186లో పుట్టారు. హిజ్రీ 282లో అరఫా రోజున మరణించారు.

15. అబూ అబ్దుల్లాహ్ అల్ హాకిమ్ (రహ్మాలై)

ప్రముఖ హదీసు పరిశోధకులు. పూర్తి పేరు అబూ అబ్దుల్లాహ్ ముహమ్మద్ బిన్ అబ్దుల్లాహ్ అల్ హాకిమ్ నీసాపూరీ. ఇబ్నుల్ బైయిగా పిలువ బడేవారు. హిజ్రీ 321లో జన్మించారు. "అల్ ముస్తద్రక్ అస్సహీహైన్" అనే గ్రంథాన్ని రచించారు. సుమారు రెండువేల మంది గురువులను కలుసుకుని, వారి దగ్గర విద్యాభ్యాసం చేశారు. దైవభక్తి పరాయణులు. ప్రామాణికమైన రచనలెన్నో చేశారు. ఈయన హిజ్రీ 405వ సంవత్సరం సఫర్ నెలలో శాశ్వతంగా కన్ను మూశారు.

16. అబూ హాతిం ముహమ్మద్ బిన్ హిబ్బాన్ (రహ్మాలై)

ప్రఖ్యాత ఇమాములలో ఒకరు. సజిస్తాన్‌లోని ఒకానొక పురమైన 'బుస్త్'కు చెందిన వారు. గొప్ప హదీసువేత్త, ధర్మవేత్త. ఇమామ్ ఇబ్నె ఖుజైమ (రహ్మాలై)గారి ప్రియ శుష్యులలో ఒకరు. హిజ్రీ 354లో సమర్‌ఖండ్‌లో మరణించారు.

2012.indd 12 11/5/12 5:04 PM

అనువాదం: ముహమ్మద్ అజీజుర్రహ్మాన్

17. ముహమ్మద్ బిన్ ఇస్‌హాఖ్ బిన్ ఖుజైమ (రహ్మాలై)

షేఖుల్ ఇస్లాంగా, గొప్ప హాఫిజ్‌గా, అగ్రశ్రేణి ఇమాములలో ఒకరుగా ఖ్యాతి గడించారు. హిజ్రీ 223లో నీసాపూర్‌లో జన్మించారు. ఖురాసాన్ ప్రాంతానికి ఇమాముగా, హాఫిజ్‌గా సేవలందించారు. 140కి పైచిలుకలు రచనలు చేశారు. కడకు హిజ్రీ 311లో నీసాపూర్‌లో మరణించారు.

18. ఇబ్నె అబూ ఖైసమ (రహ్మాలై)

ఈయన ఇమాముగా, హాఫిజ్‌గా, పరిశోధకునిగా ధార్మిక సేవలందించారు. పూర్తి పేరు అబూబక్ర్ అహ్మద్ బిన్ అబూ ఖైసమ జుహైర్ బిన్ హర్బ్ నసాయి బుగ్దాదీ. 'తారీఖుల్ కబీర్' అనే గ్రంథాన్ని వ్రాశారు. "ఈయన విశ్వసనీయులు మరియు ఎన్నదగినవార"ని దారె ఖుత్నీ ధృవీకరించారు. ఈయన గురించి ఖతీబ్ బుగ్దాదీ ఇలా అంటున్నారు: "ఇబ్నె అబూ ఖైసమ నమ్మకస్థులు, విద్వాంసులు, నిజాయితీపరులు, చరిత్రలో మంచి ప్రజ్ఞాశాలి, కవనంలో మంచి ప్రవేశం ఉన్న వ్యక్తి." ఈయన ఇమామ్ అహ్మద్ బిన్ హంబల్ (రహ్మాలై), ఇబ్నె మొయిన్‌ల వద్ద హదీసు విద్య నేర్చుకున్నారు. 94 ఏండ్ల వయస్సులో (హిజ్రీ 289లో) మరణించారు.

19.అలీ బిన్ ఉమర్ దారె ఖుత్నీ (రహ్మాలై)

బుగ్దాద్ నగరంలో 'దారె ఖుతన్' పేటకు చెందినవారు. పూర్తి పేరు అబుల్ హసన్ అలీ బిన్ ఉమర్ బిన్ అహ్మద్ బిన్ మహ్దీ బగ్దాదీ. గొప్ప హాఫిజ్ మాత్రమే గాక సాటి లేని ఇమామ్ కూడా. హిజ్రీ 306 లో జన్మించారు. ఈయనకు హదీసు విద్యపై మంచి పట్టు ఉండేది. హదీసుల కథనంలో దొర్లే పొరపాట్లను పసిగట్టడంలోనూ, ఉల్లేఖకుల పేర్లను బాగా జ్ఞాపకముంచుకోవటంలోనూ దిట్ట. దారె ఖుత్నీ హిజ్రీ 385లో మరణించారు.

20. ఇమామ్ దారిమీ (రహ్మాలై)

పూర్తి పేరు అబూ ముహమ్మద్ అబ్దుల్లాహ్ బిన్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఫజల్ బిన్ బహ్‌రామ్ తమీమి దారిమీ సమర్‌ఖందీ. సమర్‌ఖండ్‌లో షేఖుల్ ఇస్లాంగా, హదీసుల హాఫిజ్‌గా, ఇమామ్‌గా ఖ్యాతి గడించారు. "అల్ ముస్నదుల్ ఆలి" అనే గ్రంథాన్ని రచించారు. హరమైన్, ఖురాసాన్, సిరియా, ఇరాఖ్, ఈజిప్టులలో హదీసు విద్యనార్జించారు. ఇమామ్ ముస్లిం, అబూదావూద్, తిర్మిజీ, నసాయి, తదితర హదీసు ఇమాములు ఈయన ద్వారా హదీసులను ఉల్లేఖించారు. ఇమామ్ దారిమీ బహుముఖ ప్రజ్ఞాశాలీ. కడు వివేచనాపరులు. సద్గుణ సంపన్నులు. నిజాయితీ తత్పరత, మృదుత్వాలకు మారు పేరు ఆయన. ధర్మ నిష్ఠాపరులు. షరీయత్ సూత్రాలను వర్తమాన సమస్యలకు అన్వయింపజేసే విషయంలో ఆయనకు ఆయనే సాటి. సాధు స్వభావులు. ప్రాపంచిక వ్యామోహాలకు దూరంగా ఉండేవారు. హిజ్రీ 181లో జన్మించిన ఇమామ్ దారిమీ హిజ్రీ 255 జిల్ హిజ్జ 8వ తేదీన మరణించారు.

21. అబూదావూద్ తయాలిసీ (రహ్మాలై)

హదీసులను కంఠస్థం చేసుకున్న ప్రముఖులలో ఈయన చాలా గొప్పవారు. ఈయన పూర్తి పేరు సులైమాన్ బిన్ దావూద్ బిన్ జారూద్ బస్రీ. జన్మత పారసీకులు. అల్‌జుబైర్‌చే స్వేచ్ఛ నొసగబడిన బానిస. "మేము తయాలిసీని మించిన హదీసుల సంస్మర్తను చూలేదు" అని ఖల్లాస్ మరియు అల్ మదీనీ చెప్పేవారు. "ఆయన్ని మించిన సత్యసంధులను నేను ఎరుగను" అని ఇబ్నె మహ్దీ వక్కాణించారు. ఆయన వెయ్యిమంది గురువులను కలుసుకుని హదీసులను సంకలనం చేశారు. హిజ్రీ 204లో 80 ఏళ్ల వయస్సులో మరణించారు.

ఎహదీసు సేవ చేసిన ఈ మహామహుల హస్తాలు సుందరాలు. వారి జీవితాలు త్యాగాల తోరణాలతో నిండిన ఆదర్శాలు. వారందరిపై అల్లాహ్ కృపాకటాక్షాలు ఎల్లెడలా కురుయుగాక! (ఆమీన్)

22. ఇబ్నె అబూ అద్దున్యా (రహ్మాలై):


ఈయన ప్రముఖ హదీసువేత్త. సజ్జనుల కోవకు చెందిన విద్వాంసులు. పూర్తి పేరు అబూబక్ర్ అబ్దుల్లాహ్ బిన్ ముహమ్మద్ బిన్ ఉబైద్ సుఫ్యాన్ బిన్ అబూ అద్దున్యా ఖురషీ, ఉమవీ, బుగ్దాదీ. విముక్తి నొసగబడిన కుర్దిష్ బానిస. ఎన్నో పుస్తకాలను రచించారు. ఖలీఫాల, సర్దారుల సంతతిలోని పలు విద్యార్థులకు ఈయన చదువులు చెప్పారు. ఈయన దగ్గర శిక్షణ పొందినవారిలో మోతజిద్ బిల్లాహ్ కూడా ఉన్నారు. ఇబ్నె అబీ అద్దున్యా హిజ్రీ 208లో జన్మించారు. హిజ్రీ 281లో మరణించారు.

23. ఇమామ్ జుహ్లీ (రహ్మాలై):

పూర్తి పేరు అబూ అబ్దుల్లాహ్ ముహమ్మద్ బిన్ యహ్యా బిన్ అబ్దుల్లాహ్ బిన్ ఖాలిద్ బిన్ ఫారిస్. హదీసు పరిజ్ఞానంలో అమీరుల్ మోమినీన్‌గా పిలువబడేవారు. బనూ జుహ్లకు చెందిన వారు. స్వేచ్ఛ నొసగబడిన బానిస. ఈయన హరమైన్, సిరియా, ఈజిప్టు, ఇరాఖ్, రే, ఖురాసాన్, యమన్ తదితర ప్రాంతాలలో పర్యటించి అక్కడి విద్వాంసుల హదీసు పాఠాలు విన్నారు. ఆ విధంగా తన అవిరళ కృషిచే హదీసు విద్యలో ఉన్నత సోపానాలను అధిరోహించారు. ఖురాసాన్‌లో మహాజ్ఞానిగా ఖ్యాతి గడించి, బోధకునిగా సేవలందించారు. "జుహ్రీ హదీసుల పరిజ్ఞానంలో నేను ముహమ్మద్ బిన్ యహ్యా జుహ్లీని మించిన వ్యక్తిని ఎరుగను" అని ఇమామ్ అహ్మద్ (రహ్మాలై) కితాబు ఇచ్చారు. ఇమామ్ జుహ్లీ హిజ్రీ 180 తరువాత జన్మించారు హిజ్రీ 258లో కాలధర్మం చెందారు.

24. అబూ జుర్ఆ రాజీ (రహ్మాలై):

ఈయన పూర్తి పేరు ఉబైదుల్లాహ్ బిన్ అబ్దుల్ కరీం బిన్ యజీద్ బిన్ ఫరూఖ్ అబూ జుర్ఆ రాజీ. ఖురైష్ తెగకు చెందినవారు. స్వేచ్ఛ పొందిన బానిస.అత్యుత్తమ శ్రేణికి చెందిన హదీసువేత్త.



2012.indd 13 11/5/12 5:04 PM

నూరా తబస్సుమ్



క్రీస్తు పూర్వం ఐదారు శతాబ్దాలు గ్రీసులోనూ, భారత దేశంలోనూ అద్భుతమయిన తత్వ జిజ్ఞాస చేసిన దార్శనికులు మనకు కనబడతారు. చైనా,ఈజిప్పు,మధ్యప్రాచ్యంలో ఎంతో ఖగోళ విజ్ఞాన పరిశోధన చేసిన శాస్త్రజ్ఞులు మనకు తారసపడతారు. టావో తత్వం, కన్ఫ్యూషియన్ తత్వం, చార్వాక, జైన, బౌద్ధాల రూపంలో సాంఘిక తత్వాన్ని, వ్యక్తిత్వాన్ని గురించి ఎన్నో భావనలు, సిద్ధాంతాలు తెర మీదికి వచ్చాయి. అయితే అవన్నీ కొంత కాలానికి పెడత్రోవ పట్టడం, వాటి లో గారడీలు, గమ్మత్తులు లాంటివి అనేక అనవసర, అర్థరహిత విషయాలు చోటు చేసుకొన్నా యి. దాదాపు అదే బాటలో త్రిత్వం, త్రీయేక దేవుడు అన్న వాగ్వివాదాలతో క్రైస్తవమూ గాడి తప్పింది. పై మతాలు దాదాపు వ్యక్తిగత సిద్ధాంతాలు, మహిమల మీద ఆధార పడగా, ఇస్లాం మాత్రం జ్ఞానాన్ని పునాదిగా పేర్కొనింది. 'చదువు' అన్న పదంతోనే తొలి వాణి అవతరించింది. సత్యాన్ని సత్యం అని, అసత్యాన్ని అసత్యం అని ఎందుకంటారో అది ఎరుకపరచిన విధంగా మరే మతధర్మమూ విశద పర్చలేదు. ఆ విషయానికొస్తే అది సత్యాసత్యాల మధ్య ఒక స్పష్టమ యిన సరళ రేఖను గీసి చూపింది.

ఇస్లాం ప్రతిపాదించిన పద్ధతిని అనుసరించి ముహమ్మద్ దైవదౌత్య పరంపరను పరిసమాప్తం గావించేందుకు వచ్చిన చిట్టచివరి దైవప్రవక్త, ఖుర్ఆన్ కట్టకడపటి దైవగ్రంథం. మొదటి ప్రవక్త ఆదమ్ (అ), పూర్వ గ్రంథాలు సుహుఫ్ ఇబ్రాహీమ్ (అ), తౌరాత్, జబూర్, ఇన్జీల్. ఇస్లాం ప్రకారం దైవప్రవక్తలందరూ మానవమాత్రులే. అందులో ఏ ఒక్కరికీ మినహాయింపు లేదు. **'యేసు మర్యమ్ కుమారుడు దైవప్రవక్త తప్ప మరేమి కాదు'** అని ఘంటాపథంగా ప్రకటించింది. **'వివేక వచనం విశ్వాసి కోల్పోయిన అమూల్య ముత్యం. అది ఎక్కడ లభించినా దాని కోసం త్వర పడాలి'** అని చెప్పడమే కాక, **'విద్య నేర్వడం ప్రతి విశ్వాసి విద్యుక్త ధర్మం'** అని ఆదేశించడమే కాక, ఖుర్ఆన్ రూపంలో జ్ఞాన, విజ్ఞాన భాండాగా రాన్ని, ప్రవక్త (స) వారి హదీసుల రూపంలో వివేచనా నిధినిక్షేపాన్ని అందించింది. వీటి అధ్యయన ఆధారంగానే గతంలో ఎంతో ఘనమయిన చరిత్రను సొంతం చేసుకున్నారు మన పూర్వికులు. ఖుర్ఆన్ మరియు హదీసులతోపాటు ఇతర దేశాలకు సంబంధించిన మత-తాత్విక-కళ-శాస్త్ర సంబంధమయిన గ్రంథాలెన్నో అరబ్బీలో అనువాదం చేసి, వాటిని ఖిలం కాకుండా కాపాడారు వారు ప్రపంచానికి చేసిన మహోపకారం వెలకట్ట లేనిది. వారు కాపాడిన గ్రంథాలే మధ్య యుగాల అనంతరం యూరపియన్ భాషల్లోకి అనువాదం పొంది, యూరపియన్ ఆధునిక విజ్ఞానానికీ కారణమయినయి. లేకుంటే యూరపియన్లకు ప్రాచీన విజ్ఞానం అందడానికి అవకాశమే ఉండేది కాదు. **"ఆత్మీయులకు వ్యతిరేక మయినా, న్యాయాన్నీ-సత్యాన్నీ కాపాడాలి"** (4: 135) అంటుంది ఖుర్ఆన్. ప్రథమ ప్రవక్త ఆదమ్ (అ)తో జ్ఞానం అగిపోలేదు. జ్ఞానం నిజంగా అనంతం. కాలానికనుగుణంగా ప్రవక్తలు అవతరిస్తూ వచ్చారు అన్నది జగమెరిగిన సత్యం. ఇదంతా ఎందుకు చెప్పాల్సి వస్తోందంటే, **'గతమెంతో ఘనం, వర్తమానం దీనాతిదీనం'** అన్నట్టుగా మన యువత వ్యవరిస్తోంది గనక. ఇతర విషయాలతోపాటు సమాచారాన్ని అత్యంత వేగవంతంగా చేరవేసే ఫేస్‌బుక్, ట్విట్టర్ల, బ్లాగర్ల అకౌంట్లు కలిగి ఉన్న మన ముస్లిం యువత ధోరణి చూస్తుంటే మన భవిష్యత్తు ఎంత దారు ణంగా తయారు కానున్నదన్న విషయం అందోళనకు గురి చేస్తుంది.

జర జాగ్రత్త!



ఆన్‌లైన్ వ్యవహారం అన్నది బహిరంగ రహస్యం వంటిది. ఆన్‌లైన్‌లో...మీరు విద్యార్థా? విద్యాబుద్ధులు చెప్పే వారా? ఆస్తికులా? నాస్తికులా? నాయ కులా? ఆమ్ ఆద్మీయా?ఇంద్ర జాలం మీ గట్టు మట్లన్నీ ఇట్టే విప్పేస్తుంది. మీ బలాల్ని, బల హీనతల్ని మీ ప్రొ ఫైల్‌నిబట్టో, మీ అభిరుచుల్ని బట్టో, మీ పోస్ట్‌ని బట్టో, మీ కామెంట్స్‌ని బట్టో ఆంచనా కట్టేస్తుంది. కాబట్టి సెర్చ్‌లో మీ నైపుణ్యా లు, అర్హతలు, విజయాలు వచ్చేలా జాగ్రత్త పడాలి. ఒక వేళ మీ లోపాలు, బలహీనత లు, ఇబ్బంది పెట్టే సంఘట నలుఅయితే అవి జీవితంలో ఎదోక దశలో, ఎప్పుడోకప్పు డు మిమ్మల్ని వైఫల్యానికి గురి చేస్తాయి అనడంలో ఎలాంటి సందేహం లేదు.ఆ వైఫల్యం కేవలం మీరొక్కరిదే కాదు; మీ కుటుంబానిది. ఆ అపఖ్యాతి మీకొక్కరికే కాదు; మీరు పాటిం చే మతానికి కూడా. చాలా మంది ఇస్లాం,ముస్లిం,ఖుర్ఆన్, ప్రవక్త ముహమ్మద్ (స) వారి గురించి ఎవరయినా విమర్శిం చినప్పుడు ఉడతాభక్తిగానో, మరో విధంగానో జోక్యం చేసు కొని అరకొర జ్ఞానంతో తోచిన సమాధానాలిచ్చి తర్వాత నేను ఓడిపోయానానో, నేను డ్రాప్ అవుతున్నానో చెప్పేసి ఊరు కుంటారు. వారు తెలుసుకోవా ల్సిన విషయం ఏమిటంటే, వారు చేస్తున్న కామెంట్స్‌ను ఆ భాష మాట్లాగలిగే ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రజలు గమ నిస్తున్నారన్నది. రెండవది:**"నీకు తెలియని విషయాల వెంట పడ కు. చెవి, కన్ను, హృదయం - వీటన్నింటి గురించి ప్రశ్నించ డం జరుగుతుంది".**

(బనీ ఇస్రాయీల్: 36)


అలాగే మరికొందరు సోదరు లు లౌకికవాదులనిపించుకోవ డానికో, లేదా మరో ఉద్దేశ్యం తోనో ఇస్లాం మౌలిక విశ్వాసా ల్ని విమర్శించడం సరదాగా చేసుకున్నారు. వారు గుర్తుం చుకోవాల్సిన విషయం ఏమి టంటే **"(మీరు చర్చించుకుం టున్న విషయం ఏమిట? అని) నువ్వు వారిని అడిగితే, అబ్బే ఏమీ లేదు. ఏదో సరదాగా, నవ్వులాటకు ఇలా చెప్పుకుం టున్నాము" అని వారంటారు. వారిని అడుగు: 'ఏమిటి,మీరు అల్లాహ్‌తో మరియు ఆయన ఆయతులతో, ఆయన ప్రవక్తల తో పరిహాసమాడుతున్నారా?"**

(తౌబా:65)

ఆన్‌లైన్ వేదికలన్నీ మన ఉనికి ని నిరూపించుకోవడానికి ఎలా ఉపయోగపడతాయో, అలాగే మనల్ని నట్టేటా ముంచేందుకు సయితం దోహద పడతాయి.

సో, జర జాగ్రత్త!

2012.indd 14 11/5/12 5:05 PM



ప్రథమ ఖలీఫా అబూ బకర్ (ర)

మూలం: హాఫిజ్ అబ్దుల్ హఫీజ్ మదనీ

ప్రవక్త (స) వారు ప్రభవించిన సమయంలో ప్రపంచంలో రెండు అతి పెద్ద రాజ్యాలుగా ఉండేవి. ఆ రెండు రాజ్యాలు ఇతర ప్రాంతాలను తమలో కలుపుకుంటూ అరేబియా ద్వీపకల్పాన్ని సమీపించాయి.

1) ఇరాన్ రాజ్యం. మతం జోరాష్ట్రినిజం. ఇరాక్‌పై సయితం దాని అధిపత్యం ఉండేది. అక్కడి రాజు బిరుదు కిస్రా.

2) రోము రాజ్యము. క్రైస్తవం మతం. షామ్ దేశంపై దాని అధిపత్యం ఉండేది. అక్కడి రాజు బిరుదు ఖైసర్. ఈ రెండు రాజ్యాలూ ఇస్లాం, ముస్లింలకు బద్ధ శత్రువులు.

హజ్రత్ అబూ బకర్ (ర) గారు ఈ రెండు రాజ్యాలలో ఇస్లాం సందేశ ప్రచారం కోసం సన్నాహాలు చేపట్టారు. ఈ రెండు దేశాల్ని జయించడానికి అనేక సైనిక బృందాలను పంపారు కుడా.



1) ఖాలిద్ బిన్ వలీద్ (ర) గారి సారథ్యంలో ఒక సైన్యాన్ని ఇరాక్ వైపునకు పంపారు. హజ్రత్ ఖాలిద్ (ర) గారు తన సైన్యంతోపాటు ఇరాక్‌లో ప్రవేశించి అనేక పోరాటాలు జరిపారు. ఆ పోరాటాలన్నింటిలో గొలుసుల పోరాటం బాగా ప్రసిద్ధి. ఈ పోరాటం హిజ్రి శకం 13లో సంభవించింది. విశ్వాసులకు ఈ పోరాటాలన్నింటిలోనూ స్పష్టమయిన విజయం లభించింది. కొన్ని రోజుల్లోనే ఇరాక్ దేశానికి సంబంధించిన అనేక పట్టణాలు ముస్లింల వశమయ్యాయి. వాటిలో – హియరా, అన్బార్, ఐనుత్తమర్, దూమతుల్ జన్దల్ ప్రధానమయినవి. ఖాలిద్ బిన్ వలీద్ ఇరాక్‌లోనే ఉండగా ఆయనకు హజ్రత్ అబూ బకర్ (ర) గారి ఓ ఉత్తరం అందింది. **'తన సైన్యం లోంచి ఓ బృందాన్ని తీసుకొని షామ్ దేశం వైపునకు వెళ్ళి అక్కడ ముస్లిం సేనలకు వెన్నుదన్నుగా నిలవవలసింది'**గా ఉత్తర్వు ఇవ్వబడింది. ఎందుకంటే – అటు రోమ్ సేనలతో ముస్లిం యోధులు పోరాడుతున్నారు గనక. ఖాలిద్ బిన్ వలీద్ ఇరాక్‌ను వదలి షామ్ దేశానికి బయలుదేరారు. తన స్థానంలో ఉప సేనాధికారి అయిన ముస్నీ బిన్ హారిస్‌ను ఇరాక్‌లో నియమించారు.

2) ఇరాన్ దేశస్థుల్లానే రోమ్ దేశస్థులు సయితం ముస్లింలకు, ఇస్లాంకి బద్ధ శత్రువులన్న విషయం ముందే తెలుసుకున్నాము. ఈ కారణంగానే ఈ రెండు రాజ్యాలతో మహా ప్రవక్త (స) వారి కాలం నాటి నుండే యుద్ధంకొనసాగింది. మొతా యుద్ధం – హిజ్రీ శకం 8, తబూక్ యుద్ధం హిజ్రీ శకం 9 – రోమనులతో జరిగింది. అలాగే మహా ప్రవక్త (స) తన జీవిత చివరి దశలో హజ్రత్ ఉసామా (ర) గారి నేతృత్వంలో ఒక సైన్యాన్ని రొమనులతో పోరాడటానికే సమాయత్త పర్చారన్నదీ విదితమే. తర్వాత హజ్రత్ ఈ కార్యాన్ని ముందుకు నడిపారు. షామ్ దేశాన్ని కైవసం చేసుకునే నిమిత్తం నాలుగు సైన్యాలను తయారు చేసి, నాలుగు వేర్వేరు ప్రాంతాల వైపనకు పంపారు.

1) అబూ ఉబైదా ఆమిర్ బిన్ జర్రాహ్ (ర) గారి నేతృత్వంలో హిమ్స్ ప్రాంతం వైపునకు.
2) యజీద్ బిన్ అబీ సుఫ్యాన్ నేతృత్వంలో దిమష్కు వైపునకు.
3) షురహ్‌బీల్ బిన్ హసనా నేతృత్వంలో ఉర్దున్ వైపునకు.
4) అమర్ బినుల్ ఆస్ నేతృత్వంలో ఫాలస్తీనా వైపునకు.

ఈ నలుగురు సేనాధిపతులు తమ తమ సేనలతో షామ్ దేశానికి చేరుకున్నారు. తమ తమ ప్రాంతాల్లో రోమను సేనలతో తలపడ్డారు. అనేక పోరాటాలు జరిగాయి. వాటిలో ప్రసిద్ధి చెందిన పోరాటం 'యర్‌మూక్' పోరాటం.



2012.indd 15 11/5/12 5:05 PM

షేక్ కౌసర్ బాష

కారుణ్య హత్య (యుథనేషియా)


ప్రతిరోజు ఎప్పుడైతే వార్తా పేపరు చదువుటకు తీస్తామో, లేదా వార్తలు చూడటానికి చానల్ ఆన్ చేస్తామో మనకు ఆత్మహత్యల గురించి అనేక కథనాలు, ఆత్మహత్యలకు పాల్పడ్డవారి కారణాలు ఎన్నో కానవస్తాయి. వీటిలో అప్పుల బాధ తాళలేక ఆత్మహత్యలకు పాల్పడిన రైతు సోదరులు, పరీక్షలలో ఉత్తీర్ణుడు కాలేదని ఆత్మహత్యలకు పాల్పడే విద్యార్థులు. ప్రేమ ఫలించలేదని ఆత్మహత్యలకు పూనుకునే ప్రేమికులు, ఆస్తి తగాదాలలో ఒకరినొకరు చంపుకునే లేదా ఆత్మహత్యలకు పాల్పడే బంధుమిత్రులు. అనేక సంఘటనలు మా కళ్ళ ఎదుట కాన వస్తుంటాయి.

పోతే ఈ కారుణ్య హత్య గురించి తెలుసుకోవాలంటే... ముందుగా ముంబై మహానగరంలోని బాంబె కింగ్ ఎడ్వర్డ్ ఆసుపత్రిలో జరిగిన ఒక వాస్తవ సంఘటనను గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైన ఉంది. అదే విధంగా ఈ ప్రకియ ఇస్లాంలో సమ్మతమైనదా? కాదా? అనే విషయాలు తెలుసుకోవాల్సిన అవసరము ఎంతైన ఉంది.

38 సంవత్సరాల ముందు 1973లో జరిగిన వాస్తవ సంఘటన ఇదీ. బాంబె కింగ్ ఎడ్వర్డ్ ఆసుపత్రిలో యుక్తవయస్సులో ఉన్న "అరుణ షాన్‌బాగ్" ఒక స్టాఫ్ న్యూస్ పని చేస్తూ ఉన్న రోజులలో, అదే ఆసుపత్రిలో పని చేస్తున్న ఒక మగ-మృగం చేతిలో అత్యాచారానికి గురైంది. ఈ మానభంగంతో కృంగి కృశించి "కోమా"లోని వెళ్ళిపోయి దాదాపు 39 సంవత్సరాలు. ఎందరు వైద్యులు ఎన్ని ప్రయత్నాలు చేసినా లాభం లేకపోయింది.

అయితే ఈ బాధను చూడలేక "అరుణ షాన్‌బాగ్" యొక్క బంధు మిత్రులు, శ్రేయోభిలాషులు ఆమెను సున్నితంగా చంపుటకు విషం ఇచ్చి చంపుటకు బాంబె నేషన్ కోర్టులో 2009లో అపీల్ చేసుకోగా వీరి అభ్యర్థనను కోర్టు తిరస్కరించింది. ఆ తర్వాత బాంబె హైకోర్టులో పిటిషన్ వేయగా హైకోర్టు కూడా తిరస్కరించింది. అయితే వీరు ఏమాత్రం వెనుకాడక అత్యున్నత కోర్టు "సుప్రీం కోర్టు"కు అపీల్ చేసుకోగా ఏడాదిన్నర క్రితం సుప్రీం కోర్టు వెలువరించి తీర్పు అందరికీ తెలిసిందే. ఒక మనిషి ప్రాణం తీసే హక్కు ఏ ఒక్కరికి లేదని, ఇది చట్టరీత్యా నేరమని, దేవుడు ప్రసాదించిన ఈ జీవితంపై ఏ ఒక్కరికి హక్కు లేదని, ఒక మనిషి ప్రాణం తీసే హక్కు ఏ ఒక్కరికి లేదని, ఇది చట్టరీత్యా నేరమని, సర్వ హక్కులు ఆ సర్వేశ్వరునికే కలవు అని తీర్పునిచ్చారు

తల్లి గర్భంలో ఒక చిన్న మాంసపు ముద్దగా వుండే మమ్మల్ని ఆ భగవంతుడు ఒకరూపం అంగసౌష్ఠవం ప్రసాదించాడు. అంతేగాక తల్లి గర్భంలో నుండి బయటికి వచ్చిన తర్వాత జీవికననుగ్రహించి ఈ ప్రపంచములో మనకు ఏమైతే అవసరమో అవన్నియు ఈ ప్రకృతి ద్వారా ప్రసాదించాడు. కనుక మన దేహం మీద, మన ఆత్మల మీద సర్వ హక్కులు ఆ అల్లాహ్‌కే చెందుతాయి గాని మనకు ఆత్మను హత్య చేసే హక్కుగానీ, దేహాన్ని హింసించుకునే హక్కుగాని లేదు.ఆ మాట కొస్తే ఒకరి జీవితంతోగాని, మన జీవితంతోగాని చెలగాటమాడే హక్కు మనకు ఎవరిచ్చారు? అనవసరమైన ఆవేశాలకు లోనై, ఉద్రేకంతో ఆత్మ హత్యలకు పాల్పడటం అవివేకమైన చర్య. సూర తున్నిసా ఆయత్ 29లో ఇలా సెలవియ్య బడింది: **"ఓ విశ్వసించిన ప్రజలారా! ఒండొకరి సొమ్ము ను అధర్మంగా తినకండి. అయితే పర స్పర అంగీకారంతో జరిగే క్రయవిక్రయాల ద్వారా లభించే దానిని (తినవచ్చు). మిమ్మల్ని మీరు చంపుకోకండి. నిస్సందేహంగా అల్లాహ్ మీపై అమిత దయ గలవాడు".**



అసలు ఈ కారుణ్య హత్య లేదా యుథనేషియా గురించి మరియు ఆత్మ హత్యల గురించి మన ధార్మిక గ్రంథాలు ఏం చెబుతున్నాయి తెలుసుకుందాం. ఏ గ్రంథాలైనా, ఏ మతాలైనా ఆత్మ హత్యలకుగానీ, వెన్ను పోటులకుగాని అనుమతి ఇవ్వ లేదు. వీటిని తీవ్రంగా ఖండిస్తున్నాయి. ఆత్మ హత్యలు నేరమని, మహా పాపమని నిషిద్ధమని ఘంటాపథంగా చెబుతున్నాయి.

అధర్మంగా తినటమంటే దగా, మోసం, వంచన, నమ్మకద్రోహం, కల్తి వంటి దుశ్చేష్టలకు పాల్పడటం. ఇవి గాక, షరీయతు వారించిన ఏ అక్రమ పద్ధతిని వర్తకంలో అవలంబించినా అది అదర్మం క్రిందికే వస్తుంది. ఉదాహరణకు: జూదం, వడ్డీ తీసుకో వడం, అశ్లీలాన్ని పెంచిపోషించడం-అన్నీ అధర్మసంపాదన, అధర్మకార్యం క్రిందికే వస్తాయి.అలాగే ఆత్మ హత్య కూడా ఇందులోకి వస్తుంది. ఎందుకంటే అది కూడా మహాపరాధమే. ఘోరమయిన పాపాలకు, అపచారాలకు ఒడిగట్టడం కూడా తమను తాము చంపుకోవడంతో సమానమే. ఆత్మ హత్య మహాపరాధం అన్న మాట ప్రవక్త (స) వారి పలు ప్రవచనాల ద్వారా కూడా రూడీ అవుతుంది. కాబట్టి ఇది దైవం నిర్దేశించిన హద్దు అని తెలిసి కూడా ఎవరయినా అతిక్రమణకు పాల్పడితే అతన్ని నరకానికి ఆహుతి చేయడం జరుగుతుందిని తర్వాతి ఆయతులో పేర్కొనబడింది.


పోతే, ఐ.పి.సి 309 ప్రకారం ఆత్మహత్యా యత్నం చేసి బ్రతికినవారిపై కేసులు పెడతారు. ఇప్పుడు ఆ సెక్షన్ రద్దు కోసం భారత్ లా కమీషన్ సిఫారసు చేసింది. ఆత్మహత్యాయత్నం తీవ్రమైన నిరాశ నిస్పృహలతో చేస్తారు అన్నది ఎవరయినా గ్రహిస్తారు. **'వారికి కాపలసింది సహాయమే కానీ,శిక్ష కాదు'** అని ప్రయత్నాన్ని ఆపడం ఎలా?

1) అధిక శాతం మంది క్షణికావేశంతో ఆత్మ హత్య చేసుకుంటారు.వారిని ఆ బలహీనక్షణంలో ఆపగలిగితే వారు మళ్లి దాని గురించి ఆలోచించరు.

2) పని ఒత్తిడి, పరిమితి లేని కోర్కెలు...చిన్న విషయాలకే ఆవేశం, అసూయ వంటి మానసిక రుగ్మతలు తగ్గించుకోవాలి.

3) సమస్యను తల్లిదండ్రులతో, ఆత్మీయులతో పంచుకోవాలి. ఆలా చేయడానికి ముందు పిల్లలు, అమ్మనాన్నల గురించి ఆలోచించాలి

ముఖ్య గమనిక: చాలా మంది ముస్లిం సోదరులు ఆత్మహత్య మనిషిని ఇస్లాం నుండి బహిష్కరిస్తుందనో, లేదా ఆత్మహత్యకు పాల్పడి వ్యక్తి ఆత్మ ఏదోక రూపంలో తిరుగుతుంటుందనో భావిస్తుంటారు. ఇది వట్టి భ్రాంతి తప్ప మరేమీ కాదు. ఆత్మ హత్య మహాపరాధం అన్న విషయంలో ఎలాంటి సందేహం లేదు. అంత మాత్రానా మనిషి ఇస్లాం నుండి వైదొలగడు. కాబట్టి అట్టి వ్యక్తుల మన్నింపు కోసం దుఆ చేయడం మరువకూడదు సుమా!



2012.indd 16 11/5/12 5:05 PM

ధర్మోపదేశం

(5వ పేజీ మిగతా భాగం)

ఇక నాణ్యమైన ఆలోచనలు కలిగిన తల్లిదండ్రులు వారి సంతానం–వారు ధనికులయినా, నిరుపేదలయినా నిస్వార్థంగా తమ పరిధులలో ధార్మిక సేవల్ని అందించే ప్రయత్నం చేస్తారు. తాము ఆర్జించిన విద్యను, విజ్ఞానాన్ని లోకానికి, లోకవాసులకు అందజేస్తారు. అంటే కొందరు ఆధార పడతారు. కొందరు సొంత కాళ్ళ మీద నిలబడతారు. కొందరు సొంత కాళ్ళ మీద నిలబడటమేకాక ఇతరులకు ఆధారం ఇచ్చే స్థాయికి ఎదుగు తారు. తల్లిదండ్రులుగా మనం ఏ జాబితాలో చేరాలో, మన పిల్లల్ని ఏ కేటగిరిలో చేర్చాలో మనమే నిర్ణయించుకోవాలి. ఉత్త తల్లిదండ్రులుగా మిగిపోతామో, ఉత్తమ తల్లిదండ్రులుగా మన పేరు నమోదు చేసుకుంటామో మన చేతుల్లోనే ఉంది.ఒకవేళ అల్లాహ్ మనల్ని సజ్జన సంతానానికి తల్లిదండ్రులుగా **'కీర్తి కిరీటాలు'** తొడిగించి సన్మానించాలనుకుంటే అంత మాత్రం శ్రమ తీసుకోక తప్పదు.

అమ్మనాన్నలుగా మనం చదువు–ఉద్యోగానికి మించి ఎందుకు ఆలోచించం? ఎల్ల కాలం మన పిల్లలు ఒకరి క్రింద పని చేయాలని మనం ఎందుకు ఆశిస్తాము. ప్రాపంచిక విద్యను నేర్పే తల్లిదండ్రుల ధోరణి ఎలా ఉన్నా ధార్మిక విద్యను చదివించే మన బుద్ధులకు ఏమయింది? **'ఎవరి దగ్గరయినా ఉద్యోగం చేయాల్సి వచ్చినా పని నేర్చుకోవడానికే చేయాలి. ఆ పనిలో పరిపూర్ణతను సాధించాక రెక్కలు వచ్చిన పక్షివి నువ్వు! ఎంత దూరం వెళ్లగలవన్నది నీ ఇష్టము. ఎంత పైకి ఎగరగలవన్నది నీ ధైర్యం'** అని మనం మన పిల్లలకు ఎందుకు బోధించము? పిల్లల పెంపకంలో ఆధ్యాత్మిక వికాసమూ ఓ ముఖ్య భాగమే.ధర్మం గురించి, ధర్మనిర్వహణ గురించీ బాల్యంనుండే నూరిపోయాలి. ఈ ఆధ్యాత్మిక అక్షరాభ్యాసం ఎంత తొందరగా జరిగితే అంతే మంచిది. ఇక కన్నవారు నేర్పించినా, నేర్పించకపోయినా పిల్లలుగా వారు తెలుసుకోవాల్సిన ముఖ్య విషయాలు కొన్నుంటాయి. ఎందుకంటే అందరు తల్లిదండ్రులు ఆధ్యాత్మికంగా అధ్యాపక స్థాయికి చెందిన వారు కాలేరు గనక.

భయం యువత ప్రథమ శత్రువు. పిరికివాడు గొప్ప ఆలోచనల జోలికి వెళ్ళడు. ఆలోచనలు గొప్పవిగా లేనప్పుడు వ్యక్తి ఆధ్యాత్మిక జీవితం ఏమంత గొప్పగా ఉండదు. సలహాలు, సంప్రతింపులు ప్రతి విషయంలోనూ అవసరమే. కానీ, వారి ప్రతిభాపాటవాలు, శక్తిసామర్థ్యాల గురించి తెలిసిన వారి సలహాలు మాత్రమే తీసుకోవాలి. **"ఒకవేళ మీకు తెలియకపోతే జ్ఞానం గలవారిని అడిగి తెలుసుకోండి".**

(నహ్ల్: 43)

అల్లాహ్ ఇలా ఎందుకు చెప్పాడంటే, దారిన పోయే దానయ్యలందరూ ఆధ్యాత్మిక గురువులు కాలేరు గనక. బద్ధకం మహా ప్రమాదకారి. సమర్థునికి, అసమర్థునికి మధ్య గల వ్యత్యాస రేఖ ఒక్కటే – **'కష్టమే కాని సాధ్యం'** అంటాడు సమర్థుడు. **'సాధ్యమే కాని కష్టం'** అంటాడు అసమర్థుడు. కాబట్టి **'నావల్ల కాదు, నేను చేయలేనేమో, అంత స్థోమత, స్థాయి, శక్తి నాకు లేదు'** అన్న నిరాశభరిత నిస్పృహలకు స్వస్తి పలికి, ఆ స్థాయి, స్థోమత, శక్తి ఎలా వస్తుందో ఆలోచించాలి. దురలవాట్లు, దుర్వ్యసనాలు, దురాలోచనలు, ధరాలోభం, ధన దాహం, లోభం, మోహం, మదం, మత్సర్యాలు ధార్మిక విద్యార్థిని దుర్మార్గునిగా పిరికివానిగా తయారు చేస్తాయి. కుబేరుల గుమ్మం దగ్గర చేతులు జోడించి నిలబడే (?) స్థాయికి దిగజార్చుతాయి. పోతే కోపం పతనానికి తొలిమెట్టు. ఈ కారణంగానే **'మల్ల యుద్ధంలో ప్రత్యర్థిని మట్టి కరిపించివాడు కాదు బలవంతుడు, కోపం వచ్చినప్పుడు తన కోపాన్ని నిగ్రహించుకున్న ధీరశాంతుడే సిసలైన బలశాలి'** అని ప్రవక్త మహనీయులు (స)వారు చెప్పారు. **'ధార్మికంగా జీవించడం చాలా కష్టం'** అన్న నిరాశజనితమైనది. ధార్మికంగా జీవించడం అంటే కోర్కెల్ని చంపుకొని బ్రతకడం కాదు. ధార్మికంగా నడుచుకుంటూ జీవితంలోని మకరందాన్ని గ్రోలుతూ, నూటికి నూరు శాతం ఆనందిస్తూనే, కోర్కెలకు ఎక్కడ కళ్ళెం వేయాలో అక్కడ మాత్రమే వేయాలి. కోర్కెల్ని అదుపులో, పొదుపులో పెట్టుకోవాలన్నది త్యాగం కాదు. అలా అని మడి కట్టుకు కూర్చోమని ధర్మం ఉపదేశించదు. దైవానికి బాగా ఇష్టమయిన పనుల కోసం, మన దేహాలకు సుఖాన్ని కాకుండా, మన ఆత్మలకు శాంతాన్ని, ఆనందానిచ్చే కార్యాల కోసం మన స్థోమత కొద్దీ ఖర్చు పెట్టవచ్చు. అదే సమయంలో ధర్మం అంగీకరించని, అభిలషణీయం కాని వాటి విషయంలో ధర్మం ఎన్ని ఆంక్షలు విధించినా విసుగు చెందాల్సిన అవసరం లేదు. లోకులు ఏమనుకుంటారో, బంధువులు ఏమనుకుంటారో అన్న సంశయమే ఉండ కూడదు. భూమ్యాకాశాలంతటి సువిశాలమయిన స్వర్గవనాలలో విహరించాలన్నది మన ఆకాంక్ష అయితే దైవాదేశాలను, దైవప్రవక్త (స) వారి సంప్రదాయాలను మాత్రమే ఆచరణలో పెట్టాలి.**'గొప్ప ఆలోచనలు, గొప్ప కార్యాలన్నీ అవహేళతోనే మొదలవుతాయి'** అన్న విషయాన్ని విస్మరించకండి. సున్నత్ స్వర్ణ సౌధాలు నిర్మించాలి. బిద్‌అత్‌లకు గోరీ కట్టాలి. అధిక శాతం విగ్రహారాధన, సమాధుల ప్రదక్షిణ, ఫాతెహాల, పది మంది స్త్రీల కహానీల, పుక్కిటి పురాణాల సమాజంలో ధర్మాన్ని ఇంత నిష్టగా పాటిస్తే నలుగురు నవ్వి పోతారేమో అన్న అర్థం లేని సంకోచాలు వద్దు. మన ఆర్థిక పరిస్థితులు అనుకూలించినా, ప్రతికూలించినా మనం మాత్రం ధర్మానికి, న్యాయానికి కట్టుబడి జీవించాలి. స్వర్గశిఖర భాగాన్ని అధిరోహించి, సత్యప్రవక్త సహచర్యాన్ని సొంతం చేసుకొని, సత్యప్రభువు దివ్య దర్శనంతో పునీతులం అవ్వాలనుకునే మనకు ఎవరో గేలి చేస్తారన్న చింత ఎందుకు?

చిత్తశుద్ధి ప్రాధాన్యతా క్రమంలో మనల్ని మనం వర్గీకరించుకోవాలి. మనం చేసే ప్రతి కార్యం, ఖర్చు పెట్టే ప్రతి పైసా..మనకు ఆత్మానందాన్నివ్వాలి. అలా ఇవ్వలేనప్పుడు ఎందుకు అలా లేదో ఆత్మపరిశీలన చేసుకోవాలి. కటిక దారిద్ర్యంలో ఉన్నా ధర్మాన్ని చీదరించుకోకూడదు. ధార్మిక విద్య వల్ల ఒనగూడేదేమి లేదంటూ చులకన చేసి మాట్లాడకూడదు. **'దినార్ దిర్హమ్ లేనోడు కాదు దరిద్రుడు, ధర్మం లేనోడు, ధర్మప్రకారం బ్రతకనోడు సిసలయిన దరిద్రుడు'** అన్న ప్రవక్త (స) వారి మాటను సదా గుర్తుంచుకోవాలి. **'ధార్మిక విద్యార్థి పాదాల క్రింద దైవదూతలు తమ రెక్కల్నిపరుస్తారు. సృష్టిలోని ప్రతి ప్రాణి అతని కోసం దుఆ చేస్తుంది'** అన్న విషయాన్ని విస్మరించకూడదు. మనం ధర్మ పరిధిలో దేన్ని కోరుకున్నా, అది జన్నతుల్ ఫిర్‌దౌసిల్ ఆలా అయినా సరే, బలంగా కోరుకోవాలి. దాన్ని నిజం చేయడానికి యావత్తు సృష్టి ఏకమవుతుంది.

అంతిమంగా ఒక విన్నపం – మన జీవితంలో చివరి నిమిషం మనల్ని నిజంగా ప్రేమించేవారు ఎంత మంది ఉంటారు? అని సమీక్ష జరుపుకోవాలి. ఎంత ఎక్కువ మంది ఉంటే మనమదేస్థాయి విజేతలం. మన పిల్లల్నిమనం బద్ధకస్థులుగా, నిరాశావాదులుగా తయారు చేయకూడదు. వారి జీవితాన్ని వారు నిర్మించుకోగలరన్న స్థాయికి వారిని చేర్చాలి. సమస్య కంటే తామే శక్తిమమంతులమని వారు నమ్మాలి. సవాళ్లలోను అవకాశాల్ని వెతుక్కోవాలి. అవసరమయితే పద్ధతిని మార్చుకోవాలే గానీ మార్గం తప్పకూడదు. ఎందుకంటే వైఫల్యం కూడా ఒంటరిగా రాదు; అద్భుతమయిన అవకాశాలను వెంటేసుకుని మరీ వస్తుంది. అయితే ఆ సమయంలో నిరాశ నిస్పృహలలో నిండా మునిగి ఉంటాము గనక వాటిని గమనించము. ధర్మ మార్గంలో జీవిస్తూ కట్టుబట్టలతో నడి బజారులో నిలబడాల్సి వచ్చినా సరే వైఫల్యాన్ని అంగీకరించకూడదు. ఎందుకంటే మన అనుమతి లేకుండా మనల్ని ఏదీఎప్పుడూ ఓడించలేదు. మేమోడిపోయామని మనం అనుకుంటే తప్ప. చివరిగా –ఆధ్యాత్మిక నటన మహా ప్రమాదకారి. పామరుల నుంచి పండితుల దాకా.ఇది అందరికీ వర్తించే బహిరంగ హెచ్చరిక!

2012.indd 17 11/5/12 5:05 PM

ముగ్గురు అనకండి. ఆగిపోండి!



"గ్రంథ ప్రజలారా! మీ ధర్మవిషయాలలో అతిగా ప్రవర్తించ కండి. అల్లాహ్ (యెహోవా)కు సత్యం తప్ప వేరే విషయాన్ని ఆపాదించకండి. మసీహ్ (మెస్సీయా) మర్యమ్ కుమారుడైన ఈసా, అల్లాహ్ పంపిన ఒక ప్రవక్త, అల్లాహ్ మర్యమ్ వైపునకు పంపిన ఒక ఆజ్ఞ, అల్లాహ్ తరపునుండి వచ్చిన ఒక ఆత్మ తప్ప మరేమీ కాదు. కనుక అల్లాహ్‌ను, ఆయన ప్రవక్తలను విశ్వసించండి. 'ముగ్గురు' అని అనకండి ఇలా అనటం మాని వెయ్యండి. ఇది మీకే శ్రేయస్కరం. అల్లాహ్ (యెహోవా) ఒక్కడే దేవుడు. ఆయన పరిశుద్ధుడు. ఆయనకు ఒక కొడుకు ఉన్నాడనే విషయానికి ఆయన అతీతుడు. భూమ్యాకాశాలలో ఉన్న సమస్తమూ ఆయన ఆస్తియే. దాని పోషణకు, రక్షణకు ఆయనే చాలు". (ఖుర్‌ఆన్ 4:171)

"మర్యమ్ కుమారుడైన మసీహ్‌యే అల్లాహ్ అని అన్నవారు నిశ్చయంగా అవిశ్వాసానికి పాల్పడినట్లే..." (ఖుర్‌ఆన్ 5:72)

"అల్లాహ్ ముగ్గురిలో ఒకడు అని అన్నవారు నిశ్చయంగా అవిశ్వాసానికి పాల్పడినారు.." (ఖుర్‌ఆన్ 5:73)

"అల్లాహ్ – మర్యమ్ కుమారుడైన ఈసా! నీవు మనుజజాతితో అల్లాహ్‌ను కాదని నన్నూ, నాతల్లిని దేవుళ్ళుగా భావించండి అని బోధించావా?" (ఖుర్‌ఆన్ 5:116)

1.క్రైస్తవుల విశ్వాసములు ఎలా ఉన్నాయి?

దేవుడు త్రిత్వమై యున్నాడని,త్రియేక దేవుడని, ముగ్గురు దేవుళ్ళని రకరకాల విశ్వాసాలు ఉన్నాయి. పండితుల దగ్గరనుండి పామరుల వరకు ఇలానే చెబుతుంటారు. చివరికి పరిస్థితి ఎంతవరకు చేరిపోయిందంటే **'త్రిత్వం'**లోనే అనేక త్రిత్వ సిద్ధాంతాలు ఉనికిలోకి వచ్చాయి. ఉదాహరణకు కొన్ని...

1. తండ్రి దేవుడు, కుమారుడు దేవుడు, పరిశుద్ధాత్ముడు దేవుడు. వీరు ఎవరికి వారే స్వయంగా దేవుళ్ళు.
2. తండ్రి,కుమార, పరిశుద్ధాత్మ – త్రియేక దేవుడు. ఇందులో ఏ ఒక్కరిని మినహాయించినా దైవత్వం పరిపూర్ణం కాదు.
3. తండ్రి దేవుడు. ఆ తండ్రే కుమారునిగా అవతరించాడు. కాబట్టి కుమారుడు దేవుడు. ఆ కుమారుడు పరిశుద్ధాత్మ రూపంలో వచ్చాడు కాబట్టి ఇప్పుడు దేవుడు పరిశుద్ధాత్ముడే అని కొందరు.
4. మాత, పిత, కుమార అని మరికొందరు. పిత, పుత్ర, పరిశుద్ధాత్మ అని ఇంకొందరు ఇలా విభిన్న అభిప్రాయాలతో కూడిన త్రిత్వవిశ్వాసాలు నేటి క్రైస్తవ సమాజంలో ఉన్నాయి.

2. క్రైస్తవుల,పండితుల పరిస్థితి ఏమిటి?

ప్రతీ 'త్రిత్వ' సిద్ధాంతికుడు తనసిద్ధాంతమే వాస్తవమని నిరూపించడానికి అనేక పుస్తకాలు వ్రాసి లైబ్రరీలు నింపారు. ఒక సాధారణ వ్యక్తి బైబిలును పదిలి త్రిత్వానికి సంబంధించిన సాహిత్యం కనీసం ఒక్కసారి చదవాలి అని అనుకున్నా అతని జీవితం సరిపోదు అనిపిస్తుంది. త్రిత్వపు సిద్ధాంతం గురించిన వాదోప వాదాలు సాధారణ స్థాయి నుండి అత్యంత ఉన్నతస్థాయి వరకు జరిగాయి. వాదనలు అధికంగా జరిగినప్పటికీ బలమైన లేఖన ఆధారాలుగాని, వాక్య భాగాలు గాని ఇందులో కానరావు. స్వకల్పిత రచనలు, వ్యాఖ్యలు, వివరణలు అయిన ఈ త్రిత్వ సిద్ధాంతము కేవలం ఊహల నుండి ఉనికిలోనికి వచ్చినవే అని స్పష్టమై పోయింది

3.త్రిత్వము అన్య విశ్వాసమని ఎలా రుజువైంది?

1.త్రిత్వం అనే పదం బైబిలులో ఎక్కడా లేదు. (దేవుడు, బాప్తిస్మము, జీవము, రక్షణ అనే పదలు బైబిలు గ్రంథంలో అనేక సార్లు వచ్చాయి. కాని త్రిత్వం అనే పదం బైబిలులో కనీసం ఒక్కసారి కూడా రాలేదు.)

2.తన జీవితకాలంలో తన సహచరులకు గాని, సామాన్య ప్రజలకు గాని, ఏప్రవక్త, ఏ కాలంలోనూ ఎవరికి ఎప్పుడూ త్రిత్వం గురించి బోధించ లేదు.

3. బైబిలులో ఏదైనా లేఖన భాగాన్ని ఉటంకిస్తూ సువార్తికులు/(మత్తయి, మార్కు, లూకా, యోహాను) తమ సువార్తలలో ఎక్కడా ప్రస్తావించలేదు.

4.12 మంది శిష్యులేగాక పౌలు కూడా తన 14 పత్రికలలో ఈ త్రిత్వం గురించి చిన్న ఉపమానమైన ఇచ్చినట్లు బైబిలులో ఎక్కడా లేదు.

5. బైబిలులో ముఖ్యంగా యేసును గూర్చి – **'ఆయన ఉపమానము లేకుండా ఏమియు బోధించలేదు'** అని ఉంది. ఈ త్రిత్వ విశ్వాసము గురించి యేసువారు ఉదాహరణతో లేదా సాధారణంగా బోధించిన వాక్య భాగం మనకు కనిపించదు.

6. ఏ విధంగానైతే దేవుడిని ఒక్కడుగా, అద్వితీయుడుగా మరియు యేసు ను క్రీస్తు (మెస్సీయా)గా విశ్వసించకపోతే వచ్చే పర్యవసానం గూర్చి బైబిలు స్పష్టంగా హెచ్చరించిందో అదే విధంగా ఈ త్రిత్వ విశ్వాసం కలిగి ఉండకపోతే లేక తిరస్కరిస్తే కలిగే పర్యవసానం ఏమిటో? లేదా త్రిత్వపు విశ్వాసం కలిగియుంటే వచ్చే ఫలితమేమిటో బైబిలులో ఎక్కడా ప్రస్తావించ చలేదు.

7. విచిత్ర విషయం ఏమిటంటే పూర్తి బైబిలులో "త్రిత్వం" అనే పదం లేదని త్రిత్వవాదులు సహితం అంగీకరించడం మరియు సాక్ష్యమివ్వడం.

8. ఎంతో మంది త్రిత్వం బైబిలు ద్వారా నిరూపిస్తామని బయలుదేరి ఆగి పోతున్నారు.

2012.indd 18 11/5/12 5:05 PM

9. వాక్య భాగంలోని కొన్ని పదాలను దాని సందర్భాలను మార్చి, వాక్యాలను చీల్చి కొందరు వ్యాపింపచేస్తున్న ఊహలు, అపోహలు, కల్పించిన నోటి మాటలు మాత్రమే కనుక ఈ త్రిత్వం మానవులు కల్పించింది దైవోపదేశం ఎలా అవుతుంది?

10. చర్చివ్యవస్థ ఈ త్రిత్వం గురించి అస్పష్టంగా, అర్థం లేకుండానే నమ్ముతూ, నమ్మించడానికి ప్రయత్నిస్తూ ముందుకు సాగిపోతున్నట్లుగా తమ తమ వాదనలతో త్రిత్వాన్ని రుజువు చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు.

11. త్రిత్వమును సత్యం అని చెప్పడానికి ఎవరేవిధంగా ప్రయత్నించినా దేవుడుఒక్కడు అద్వితీయుడు. గోధుమల మధ్య త్రిత్వం అనే నోటి మాట సాతాను విత్తిన గురుగు అని ఆలోచనా పరులకు స్పష్టం కాక మానదు. ఎందుకంటే యేసుముందే చెప్పారు. **"గోధుమల మధ్య గురుగులు విత్తబడతాయి. అవి విత్తువాడు సాతాను".**

(మత్తయి 13:24-26,39)

ఈ విధంగా త్రిత్వసిద్ధాంత విశ్వాసము సాతాను ప్రేరణతో బలహీన విశ్వాసుల నుండి ఉద్భవించిన **'ఒక అన్య విశ్వాసమే'** గాని దైవలేఖనానికి సంబంధించినది కాదని గ్రహించగలిగే వారికి అర్థమవుతుంది.

4. యేసు చేసిన హెచ్చరిక!

1. **"నోట పడునది మనుష్యుని అపవిత్ర పరుచదు గాని నోట నుండి వచ్చునదియే మనుష్యుని అపవిత్ర పరచునని వారితో చెప్పెను."**

(మత్తయి 15:11)

త్రిత్వం నోటిమాట కాదా? అది మనుష్యులను అపవిత్రపరచడం లేదా?

2. **'మీరు మీ పారంపర్యాచారము నిమిత్తము దేవుని వాక్యమును నిరర్థకము చేయుచున్నారు.'**

(మత్తయి 15:6)

త్రిత్వం సంఘములలో వస్తున్న పారం పర్యాచారముతో కూడిన విశ్వాసము కాదా?

5. 'దేవుడు ఒక్కడే'అనేది యేసు మాట కాదా?

1. **"యేసు-అందుకు నేను సత్పురుషుడని యేల చెప్పుచున్నావు? దేవుడొక్కడే తప్ప మరి ఎవడును సత్పురుషుడు కాడు".**

(లూకా 18:19)

2. **"...ఒక్కడే మీ తండ్రి. ఆయన పరలోక మందున్నాడు."**

(మత్తయి 23:9)

3. **"...మంచివాడొక్కడే, నీవు జీవములో ప్రవేశింపగోరిన యెడల ఆజ్ఞలను గైకొనుమని చెప్పెను."** (మత్తయి 19:16)

'దేవుడు ఒక్కడే' అనే యేసు మాటపై విశ్వాసముంచువాడు బండ మీద ఇల్లు కట్టుకొన్న బుద్ధిమంతుని పోలిఉంటాడు. దేవుడు త్రిత్వము అనేది యేసు మాటకాదు మన నోటిమాట మాత్రమే. త్రిత్వముపై విశ్వాసముంచువాడు ఇసుక మీద ఇల్లు కట్టుకొన్న బుద్ధిహీనుని పోలియుండడా? దేవుడు మనకు విచక్షణా జ్ఞానం ఇచ్చాడు కావున ఈ విషయం పరిశీలించి తెలుసుకోవాలి.

6. దేవుడిని మరియు యేసును విశ్వసిస్తే ఏమి లభిస్తుంది? అద్వి తీయుడు. ఆయన మన కన్నులకు అగోచరుడు అనే వాక్యము నిరర్థకము చేయడం లేదా?

1. "నా మాట విని నన్ను పంపినవానియందు విశ్వాసముంచువాడు నిత్యజీవము గలవాడు..." (యోహాను 5:24)

2. "అద్వితీయ సత్యదేవుడవైన నిన్నును, నీవు పంపిన యేసుక్రీస్తును ఎరుగుటయే నిత్య జీవము". (యోహాను 17:3)

3. **"కాబట్టి ఈ నా మాటలు విని వాటి చొప్పున చేయు ప్రతివాడును బండమీద తన ఇల్లు కట్టుకొనిన బుద్ధిమంతుని పోలియుండును. వాన కురిసెను, వరదలు వచ్చెను, గాలి విసిరి ఆ ఇంటి మీద కొట్టెను గాని దాని పునాది బండ మీద వేయబడెను గనక, అది పడలేదు. మరియు నా ఈ మాటలు విని దాని ప్రకారము చేయని ప్రతివాడు ఇసుక మీద తన ఇల్లు కట్టుకొనిన బుద్ధిహీనుని పోలియుండును. వాన కురిసెను, వరదలు వచ్చెను, గాలి విసిరి ఆ ఇంటి మీద కొట్టెను, అప్పుడది కూలబడెను".** (మత్తయి-7: 24-27)

ఇంకా బైబిల్లో అనేక వాక్యాల ప్రకారం దేవునిని అద్వితీయుడుగా గుర్తించాలి. మరియు యేసును క్రీస్తుగా నమ్మాలి అని యేసు వారే స్వయంగా చెప్పారు.

7. త్రిత్వ విశ్వాసము వలన కలిగే పర్యవసానం?

1. **"...ఎవడైనను వీటితో మరి ఏదైనను కలిపినయెడల ఈ గ్రంథములో వ్రాయబడిన తెగుళ్ళు దేవుడు వానికి కలుగజేయును."**


(ప్రకటన 22:18)

2. '..విశ్వాస మూలము కానిది ఏదో అది పాపము'. (రోమా 14:23)

3. "...ఏలయనగా పాపము వలన వచ్చు జీతము మరణము..."

(రోమా 6:23)

పై వాక్యముల ప్రకారం ఏదైనా కలిపితే వచ్చే ఇహలోక సంబంధమైన తెగుళ్ళే కాక **'దేవుడు త్రిత్వం'** అని లేని విశ్వాసమును కలిగియుండుట ద్వారా పాపము-ఆ పాపము వలన మరణము వస్తుందని బైబిలు హెచ్చరిస్తుంది.



8. దేవుడు త్రిత్వమా? ఒక్కడా?

యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు: "...నే నొకడనే..."

(యెషయా44:24)

యేసు సందేశం: '.దేవుడొక్కడే..'

(మార్కు10:18)

పౌలు సాక్ష్యం: "..దేవుడొక్కడే.."

(1తిమోతి 2:5)

"అందరికి తండ్రియైన దేవుడు ఒక్కడే.." (ఎఫిసి 4:5-7)

యాకోబు సాక్ష్యం: "దేవుడు ఒక్కడే..." (యాకోబు 2:19)

బైబిలులో యెహోవా మొదలుకొని అందరి నోట దేవుడు ఒక్కడే-అనే సందేశం వినబడుతుంటే నేడు క్రైస్తవుల నోట దేవుడు త్రిత్వము అని త్రియేక దేవుడని ముగ్గురు దేవుళ్ళని చెప్పే మాటలు ఆశ్చర్యం హాస్యాస్పదం కాదా?

9. తీర్పు దినమున ఏమవుతుంది?

"... ఆ దినమున యెహోవా ఒక్కడే అనియు, ఆయనకు పేరు ఒక్కటే అనియు తెలియబడును."

(జెకర్యా 14:9)

చేతులు కాలాక ఆకులు పట్టుకొని ప్రయోజనంకుండదు.కాబట్టి నిత్య నరకం నుండి రక్షింపబడి నిత్య జీవాని (స్వార్గాని)కి వారసులు కావాలని పరితపిస్తున్న ప్రతి సత్యాన్వేషకుడు నిర్ణయం తీసుకోవలసిన సమయమిది.

(సనాతన సందేశ కేంద్రం)

2012.indd 19 11/5/12 5:05 PM

ఐపిసి ఆధ్వర్యంలో ఈదుల్ అజ్హా పండుగ సంబరాలు

26.10.2012 వ తేది శుక్రవారం నాడు ఐపిసి ఆధ్వర్యంలో టిఎమ్ఎ సహకారంతో తెలుగు ముస్లిం సోదరులు చాలా ఘనంగా త్యాగోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఐపిసి వివిధ బ్రాంచీల నుంచి విచ్చేసిన ప్రబోధకులు మరియు టిఎమ్ఎ కార్యకర్తలు స్థాయికి మించిన సేవల్ని అందించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మౌలానా షేక్ అబ్దుస్సలామ్ ఉమ్రీ గారి సారథ్యంలో ఈద్ నమాజుతో ప్రారంభమయిన ఈ కార్యక్రమం, తర్వాత మౌలానా ముహమ్మద్ సలీమ్ జామయీ గారి ప్రసంగం, ఐపిసి ధర్మ ప్రబోధకులు షేక్ ముహమ్మద్ బిలాల్ మరియు టిఎమ్ఎ అధ్యక్షులు శ్రీ షౌకత్ అలీ ఖాన్‌గారి నేతృత్వంలో క్రీడాపోటీలు, **నెలవంక** సంపాదకులు సయ్యిద్ అబ్దుస్సలామ్ ఉమ్రీ గారి పర్యవేక్షణలో సాంస్కృతిక పోటీలతో ఆద్యంతం ఆహ్లాదకరంగా సాగింది. ఈ కార్యక్రమానికి సొదరులు శ్రీ న్యామతుల్లాహ్ గారు కన్వినర్‌గా వ్యవహరించగా, తుది పలుకులు సోదరులు శ్రీ అన్వర్ గారు చెప్పారు.













ఐపిసి సిటీ బ్రాంచ్ ఆధ్వర్యంలో దోహా పార్క్ విహారయాత్ర

05.10.2012 వ తేది శుక్రవారం నాడు ఐపిసి ఆధ్వర్యంలో సిటీ బ్రాంచీ విద్యార్థులు దోహా పార్కును సందర్శించుకున్నారు. ఈ సందర్భంగా విహారయాత్రకు విచ్చేసిన విద్యార్థుల నుద్దేశించి ఐపిసి ప్రభోధకులు షేక్ ముహమ్మద్ బిలాల్ గారు ప్రసంగించారు. ఒక ముస్లింగా ప్రవక్త మహనీయ ముహమ్మద్ (స) వారి పట్ల ఎటువంటి ప్రేమ, విధేయత కలిగి ఉండాలన్న విషయాన్ని ఆయన నొక్కి వక్కాణించారు. వినోద వాతావరనంలో సాగిన ఈ కార్యక్రమం ఎన్నో మధుర స్మృతుల్ని ఇచ్చింది.

2012.indd 20 11/5/12 5:05 PM

ఐపిసి ఖైతాన్ ఆధ్వర్యంలో విహార యాత్ర

05.10. 2012 వ తేది శుక్రవారం నాడు ఐపిసి ఖైతాన్ బ్రాంచ్ ఆధ్వర్యంలో మౌలానా షేక్ అబ్దుస్సలామ్ ఉమ్రీ గారి సారథ్యంలో తెలుగు న్యూ ముస్లిం సోదరులు కువైట్‌లోని జంతు ప్రదర్శనాశాలను సందర్శించుకున్నారు. ఈ సందర్భంగా **'విశ్వాసులు పరస్పరం సోదరులు'** అన్న అంశంపై మౌలానా షేక్ అబ్దుస్సలామ్ ఉమ్రీ గారు ప్రసంగించారు. వినోదభరితంగా సాగిన ఈ విహార యాత్ర ఆనందంగా ముగిసింది.

అలాగే ఐపిసి ఖైతాన్ బ్రాంచీ సహకారంతో జామియా దారుస్సలామ్ ఉమ్రాబాద్ ఓల్డ్ స్టూడెంట్స్ ఆధ్వర్యంలో బ్రహ్మాండమయిన కవి సమ్మేళన సభ కూడా నిర్వహించబడింది.











ఐపిసి జహ్రా బ్రాంచీ ఆధ్వర్యంలో ఈద్ గెట్ టు గెదర్

29.10.2012 వ తేది సోమవారం నాడు ఐపిసి జహ్రా బ్రాంచీ ఆధ్వర్యంలో మౌలానా సయ్యిద్ అహ్మద్ ముహమ్మదీ మరియు ఐపిసి ప్రబోధకులు షేక్ ముహమ్మద్ బిలాల్ గారి సారథ్యంలో **'విశ్వ మానవ సోదర భావం'** అన్న బ్యానర్ క్రింద **'ఈద్ గెట్ టు గెదర్'** కార్యక్రమం జరిగింది. జహ్రాలో నివసించే తెలుగు సోదరుల మధ్య సదవగాహన వారధి కావాలన్న సదుద్దేశ్యంతో జరిగిన ఈ కార్యక్రమం మౌలానా సయ్యిద్ అహ్మద్ గారి ఖుర్‌ఆన్ పారాయణంతో మొదలయి, సోదరులు అబ్దుర్రహ్మాన్ అనువాదం మరియు సోదరులు షేక్ రియాజ్ గారి భక్తి గేయం, సోదరులు రెడ్డి గారి పరిచయ పలుకులు, ఆ తర్వాత సయ్యిద్ అబ్దుస్సలామ్ ఉమ్రీ గారి **'సమయమే జీవితం'** అన్న అంశం మీద పవర్ పాయింట్ ప్రజంటేషన్‌తో ముగిసింది. మిత్ర వాతావరణంలో విజ్ఞానదాయకంగా సాగిన ఈ కార్యక్రమానికి షేక్ ముహమ్మద్ బిలాల్ గారు కన్వీనర్‌గా వ్యవహరించారు.

2012.indd 21 11/5/12 5:06 PM

దివ్యఖుర్‌ఆన్ బహుశా ప్రపంచంలోకెల్లా అతి విస్తారంగా చదవబడే గ్రంథం. అత్యధికంగా కంఠస్థం చెయ్యబడేది కూడా. బహుశా నమ్మినవారికై అత్యంత ప్రభావం చూపేది కూడా ఇదే... ఈ సందేశమే విగ్రహాలను తుడిచి పెట్టింది. తమ జీవితాలను దేశాలను విప్లవాత్మకంగా మార్చుకోమని మనుషుల్లో ప్రేరణ కల్గించింది". (James A. Michener)

"ఖుర్‌ఆన్ - ఇది ప్రపంచంలో మరే మత గ్రంథంకన్నా అధికంగా చదవబడుతుంది. దాదాపు 25 (నేడు 160) కోట్ల మంది ముస్లింలు, ముహమ్మద్ అనుయాయులు రోజుకు అయిదు సార్లు ఆల్ ఖుర్‌ఆన్‌ని పారాయణం చేస్తారు, పఠిస్తారు. ఇది వారి జీవితాంతం, వారు మాట్లాడటం ప్రారంభించిన కాలం నుండి జీవితంలో ప్రతి రోజూ కొనసాగుతూనే ఉంటుంది". (చార్లెస్ ఫ్రాన్సిస్)



"న్యాయభావం అన్నది ఇస్లాం ఆదర్శాల్లో ఎంతో అద్భుతమయిన ఆదర్శం. ఎందువల్లనంటే నేను దివ్యఖుర్‌ఆన్‌ని పఠిస్తున్నప్పుడు గ్రహించాను. అందులో జీవితానికి సంబంధించిన గతి శీలమయిన సిద్ధాంతాలున్నాయి. అవి ఏవో మంత్రతంత్రాలు కావు. వాటిలో అనుదిన జీవితపు ఆచరణ నియమావళి ఉంది. అది యావత్తు జగత్తుకూ సముచితంగా ఉపయుక్తమవుతుంది."

(సరోజినీ నాయుడు)






"ఖుర్‌ఆన్‌ని విజ్ఞాన శాస్త్రాల మూల సరోవరంగా మనం గ్రహిస్తున్నామంటే దానికి ఆశ్చర్య పడవలసిన పని లేదు. భూమ్యాకాశాలలో దేనితో సంబంధించినవైనా ప్రతి విషయం - మానవ జీవితం, వాణిజ్యం, కళలు - అన్నీ సందర్భానుసారం స్పర్శించబడ్డాయి. దీని వల్ల అసంఖ్యాకమయిన ఏక విషయక వ్యాసాలకు తావిచ్చింది. అవి దివ్య గ్రంథానికి వాఖ్యానాలుగా రూపొందాయి...అదే విధంగా ఖుర్‌ఆన్ వైద్య శాస్త్ర అధ్యయనికి ఉపపరిశోధనకు ఊపునిచ్చింది. అన్నిటా చింతన చెయ్యడాన్ని, ప్రకృతిని అన్ని విధాల అధ్యయనం చెయ్యాలన్న భావాన్ని ప్రోత్సహించింది".

(Herting hirschfeld, ph.d.)





మానవ జాతికి 'మాగ్నా కార్టా'

అంతిమ దైవ గ్రంథం ఖుర్‌ఆన్

"సరే. ఒకవేళ (కొందరు భావించినట్టు) ఖుర్‌ఆన్ ఆయన సొంత రచనే అయితే ఇతరులు కూడా అలా రచించగలరు. అయితే ఎవరయినా సరే అలాంటి పది వచనాలు రచించమనండి. వారలా చెయ్యలేకపోతే (వారు రచించలేరనడానికి మానవ సుదీర్ఘ ప్రయత్నాల వైఫల్యమే సాక్ష్యం) వారు ఖుర్‌ఆన్‌ని అనుపమానమయిన ప్రత్యక్ష మహత్యమని ఒప్పుకోవాలి". (హెచ్.ఎ.ఆర్. గిబ్బ్)